APBIL/26/A4072.
గోదావరి భవిష్యత్
వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

## రెండు డిమాండ్లపై కేంద్రం సానుకూలంగా ఉంది: సీజేపీ ప్రతినిధి

నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత తీసుకోవాలంటూ పట్టుబడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కొందరు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, జితేందర్ సింగ్‌లతో సమావేశమయ్యారు. నీట్ సహా విద్యా వ్యవస్థలో కీలక అంశాలపై చర్చించారు. దాదాపు గంటన్నరపాటు ఈ చర్చలు జరిగాయి. తమ డిమాండ్లను సీజేపీ లిఖితపూర్వకంగా ప్రభుత్వం ముందుంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని సీజేపీ ప్రతినిధులు స్పష్టం చేశారు. పేపర్ లీక్ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించాలని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్ర మంత్రులు స్పందిస్తూ తమకు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. దీంతో. రేపు మరోసారి భేటీ అయ్యేందుకు ఇరు వర్గాలు నిర్ణయించాయి.

## నీట్‌పై రాజకీయాలు వద్దు.. రాహుల్ గాంధీకి పీవీఎన్ మాధవ్ సవాల్

విశాఖపట్నం : యువత భవిష్యత్ పరమావధిగా ప్రధాని మోదీ పని చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యలో అనేక సంస్కరణలని ప్రధాని తీసుకువచ్చారని తెలిపారు. IIT, IIM, గిరిజన విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. దేశంలో మెడికల్ సీట్లు పెంచారన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే.. ఈ ప్రభుత్వంలో లీకులు చాలా తక్కువ జరిగాయని చెప్పుకొచ్చారు. నీట్‌లో లీకులు తెలిసిన వెంటనే చర్యలు తీసుకున్నారని మాధవ్ అన్నారు. నీట్ పేరుతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నారని మండిపడ్డారు. నీట్ సాకు చూపి.. ప్రధాని, సుప్రీంకోర్టుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

సంపుటి : 1 సంచిక : 63 జూలై 25 శనివారం 2026 పేజీలు : 8 వెల : 2 రూ.

# 10 ఏళ్ల జైలు, రూ.కోటి జరిమానా

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..

దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలు, ప్రభుత్వ నియామక ప్రక్రియల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న పేపర్ లీకేజీ ముఠాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన అడుగులు వేస్తోంది. ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ నియామకాల పారదర్శకతను కాపాడేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ అక్రమ పద్ధతుల నివారణ చట్టం'లో విప్లవాత్మక సవరణలు తీసుకురావడానికి రంగం సిద్ధం చేసింది పరీక్షా పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలిన వారికి 5 నుంచి 10 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించే అవకాశం ఉంది. అలాగే రూ.1 కోటి వరకు భారీ జరిమానా విధించేలా నిబంధనలను మరింత కఠినతరం చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ అంశంపై సోమవారం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడతామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అమల్లో ఉన్న 2024 నాటి ప్రవేశ పరీక్షల అక్రమ పద్ధతుల నివారణ చట్టం ప్రకారం వ్యక్తిగతంగా పేపర్ లీక్‌కు పాల్పడిన వారికి 3 నుంచి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లకు పాల్పడితే 5 నుంచి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1 కోటి వరకు జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయి. అయితే తాజా సవరణలతో ఈ శిక్షలు, జరిమానాలను మరింత కఠినతరం చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతమయ్యాయి. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. లీకేజీలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ప్రధాని మోదీ ఇటీవల వీడియో సందేశంలో వెల్లడించారు. పేపర్ లీక్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు కూడా కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఢిల్లీలో తొలి ప్రత్యేక కోర్టు ఏర్పాటు కాగా.. మరో నాలుగు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను త్వరలో ప్రారంభించనున్నారు. ఈ కోర్టుల ద్వారా పేపర్ లీక్ కేసుల విచారణను ఏడాది లోపే పూర్తిచేసి దోషులకు శిక్షలు విధించేలా చట్టంలో మార్పులు చేయనున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదిత సవరణలకు శుక్రవారం జరిగే కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. అనంతరం వచ్చే




వారంలో సంబంధిత బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఢిల్లీలో నిరసనలు కొనసాగిస్తున్న సీజేపీ ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం మరోసారి చర్చలు జరపనుంది. రాజ్యాంగ క్లబ్‌లో జరిగే ఈ సమావేశంలో పేపర్ లీక్‌ల నివారణకు తీసుకోబోయే చర్యలపై చర్చించనున్నట్లు సమాచారం. జులై 20న జరిగిన హింసాత్మక నిరసనల అనంతరం ఇరు పక్షాల మధ్య ఇది రెండో సమావేశం కానుంది. లీకేజీలపై సమగ్ర చర్యలు తీసుకుంటామని కేంద్రం హామీ ఇవ్వడంతో ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించారు. అయితే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని సీజేపీ స్పష్టం చేసింది. ఈ నిరసనల కారణంగా ఢిల్లీలోని పలు మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేయగా.. ఇదే అంశంపై పార్లమెంట్‌లో కూడా ప్రతిపక్షం నిరసనలు కొనసాగిస్తోంది.

# కుంకీ ఏనుగులకు పవన్ వెల్ కమ్




కుంకీ ఏనుగులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వాగతం పలుకుతున్నారు. పవన్ ఆదేశాలతో రెండు కుంకీ ఏనుగుర్లు చిత్తూరు జిల్లా నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీ శాఖ అధికారులు తరలిస్తున్నారు. దాంతో ఈ ఏనుగులు వచ్చే మార్గమధ్యంలో అంటే మంగళగిరి వద్ద కుంకీ ఏనుగులకి పవన్ కళ్యాణ్ ఘన స్వాగతం పలుకుతారు. ఈ విధంగా మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద కుంకీ ఏనుగులకు సాదర స్వాగతం పలికేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కుంకీ ఏనుగులకి పూలు చల్లి స్వాగతం పలికిన అనంతరం వాటికి ఆహారం సైతం అందిస్తారు. అనంతరం వాటిని పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపుకు సాగనంపుతారు. జంట ఏనుగులతో : ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జంట ఏనుగులు అభిమన్యు జయంత్ పార్వతీపురం జిల్లాకు వెళ్తున్నాయి. పార్వతీపురం జిల్లాలో పంట పొలాలను నాశనం చేస్తున్న అడవి ఏనుగులతో రైతులు ఇబ్బంది పడుతున్నారు దాంతో పవన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా మన్యం ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పవన్ ఇచ్చిన ఆదేశాల మేరకు కుంకీ ఏనుగులు ఆ జిల్లాలోకి అడుగు పెట్టబోతున్నాయి. ఈ కుంకీ ఏనుగులు వస్తే కనుక మన్యం జిల్లా ప్రజలకు అడవి ఏనుగుల బెడద నుంచి భారీ ఎత్తున ఊరట లభిస్తుందని అధికారులు అంటున్నారు. నీట్ లీక్‌లపై మోడీ యాక్షన్ మోడ్.. చట్టం నుంచి చర్చల వరకు వరుస నిర్ణయాలు ఈ రెండు కుంకీ ఏనుగులల్లో జయంత్ అనేది నానియాల్ ఏనుగుర్ల శిబిరంలో ప్రత్యేక శిక్షణ పొందగా, అభిమన్యు అనే ఏనుగుని కర్ణాటక నుంచి తీసుకుని వచ్చారు. ఈ కుంకీ ఏనుగులకు అడవి ఏనుగులని కట్టడి చేయడంలో విశేషమైన అనుభవం ఉంది. ఇప్పటికే ఇవి చాలా కీలక ఆపరేషనలో పాల్గొని తమ సత్తా నిరూపించుకున్నాయి. ఇక పార్వతీపురం మన్యం జిల్లాకు పొరుగున సరిగద్దుగా ఉన్న ఒడిషా నుంచి పెద్ద ఎత్తున అడవి ఏనుగులు వస్తున్నాయి. అవి ఏకంగా పంట పొలాలలోకి దూరి మొత్తం పంటలను సర్వ నాశనం చేస్తున్నాయి. దాంతో రైతాంగం అంతా వీటి బెడద నుంచి కాపాడాలని మొర పెట్టుకుంది – ఫైర్ బ్రాండ్ రోజా సైలెంట్...నగరిలో ఏమి జరుగుతోంది ? కుంకీ ఏనుగులు అంటే : ఇక కుంకీ ఏనుగులు అంటేనే అడవి ఏనుగులను అదుపు చేయడానికి తరిమికొట్టడానికి లేదా పట్టుకోవడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన పెంపుడు ఏనుగులుగా చెబుతారు. ఇవి మానవ వన్యప్రాణుల మధ్యలో సంఘర్షణలను తగ్గించడంలో అటవీ శాఖకు ఎంతో కీలకంగా సహాయపడతాయి. అడవి ఏనుగుల గుంపులను పంట పొలాల నుండి అడవుల్లోకి తిరిగి మళ్లించడం కోసం వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. సాధారణంగా మగ ఏనుగులు శారీరకంగా బలంగా, దూకుడుగా ఉండటం వలన వాటినే ఎక్కువగా కుంకీలుగా ఎంపిక చేస్తారు. ఇవి అడవి ఏనుగులను భయపెట్టి శాంతపరచడంలో విశేషమైన నేర్పు కలిగి ఉంటాయి.

# తల్లిదండ్రులు-టీచర్లు కలిస్తేనే విద్యార్థుల విజయం

- **తల్లిదండ్రులు-టీచర్లు కలిస్తేనే విద్యార్థుల విజయం**
- **మెగా పీటీఎంతో విద్యా వ్యవస్థలో కొత్త అధ్యాయం**
- **ప్రభుత్వ బడులపై పెరుగుతున్న నమ్మకం**
- **సంక్షేమం విషయంలో రాజీ ప్రసక్తే లేదు**
- **గిరిజనులకు అండగా ఉంటాం... ఆందోళన వద్దు**
- **రంపచోడవరంలో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు**

రంపచోడవరం : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆయన.. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఇప్పటికే గణనీయమైన మార్పులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలల నుంచి లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరడం ప్రభుత్వ విద్యపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. విద్యార్థుల మార్కులు తగ్గితే అది విద్యాశాఖ పనితీరుపైనే ప్రతిబింబిస్తుందని, అందుకే మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు మట్టిలో మాణిక్యాలని, సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విద్యే పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగలిగే గొప్ప ఆస్తి అని, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు రాణించడానికి విద్యే కారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధి బాధ్యతను తల్లి, తండ్రి ఇద్దరూ సమానంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లకు తల్లులతో పాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులేనని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా మెగా పీటీఎంలను నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఉపాధ్యాయులు మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా బోధనా విధానాలను మార్చుకోవాలని, కొత్త పద్ధతులను అవలంభించాలని సూచించారు. టీచర్లకు ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తోందని, బదిలీలను పారదర్శక కౌన్సెలింగ్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.

### విద్యతో పాటు ఆరోగ్యం, ఉపాధిపైనా ప్రత్యేక దృష్టి

రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. తల్లికి వందనం పథకం నిధులు ఇప్పటికే తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయని చెబుతూ జమ అయ్యాయా లేదా అంటూ సభలోనే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, సోలార్ విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అలాగే ప్రజారోగ్యంపై దృష్టి సారించామని... ఆగస్టు నుంచి సంజీవని హెల్త్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని తెలిపారు. పైగా 14 శాతం మేర వడ్డీలకు కొన్ని అప్పులను తెచ్చిందని ముఖ్యమంత్రి ప్రజలకు వివరించారు. ఆ అప్పులను నెమ్మదిగా తీర్చేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని.. అలాగే వడ్డీలు తగ్గించేలా కసరత్తు చేస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే మరోవైపు సంక్షేమం, అభివృద్ధిని సమతూకంగా కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలను విస్తరిస్తామని వెల్లడించారు. హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని గుర్తుచేశారు. తన పాలనలో 16 ఏళ్లలో 14 సార్లు డీఎస్సీ నిర్వహించానన్నారు. ఈ ఏజెన్సీ ఏరియాలో ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో రిక్రూటైన ఉపాధ్యాయులే ఉన్నారని దానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రధాని మోదీ, తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చప్పామిని.. దానికి అనుగుణంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తాము కూటమిగా రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని... మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు రిక్రూట్ చేస్తే... దానిపై బురద జల్లుతున్నారని సీఎం విమర్శించారు. రిక్రూటైన టీచర్ల మనోభావాలను దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని ఇలాంటి వారిని కట్టడి చేయాలని సూచించారు. రాజకీయ నేతలు, అధికారులు తేడాగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. రంపచోడవరం నియోజకవర్గంలో గతంలో కొందరు దుర్మార్గాలు చేశారని... దళిత డ్రైవరును చంపి డోర్ డెలివరి చేసిన నేతలు ఇక్కడ రాజకీయం చేశారని గుర్తు చేశారు. తల్లిని, చెల్లిని గౌరవించని వాళ్లు సమాజానికి ఏం చెబుతారు..? ఏం మేలు చేస్తారని.. ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదని సీఎం అన్నారు. మంచిని ప్రోత్సహించాలి... చెడును తప్పు పట్టాలని అప్పుడే సమాజంలో మార్పు వస్తుందని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నామని... ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ.. వారు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తున్నామని చెప్పారు. 94 శాతం స్ట్రైక్ రేటుతో గడచిన ఎన్నికల్లో గెలిపించారని... వచ్చే ఎన్నికల్లో అంతకు మించిన



గెలుపును సాధిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

### డ్రగ్స్‌కు చెక్... గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టి ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పించామని గుర్తు చేశారు. పిల్లలకు చక్కటి విద్యను అందిస్తామని... ఉద్యోగాలకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా పెద్దపెద్ద పరిశ్రమలను తెస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖకు గూగుల్ సంస్థ వచ్చిందని... భోగాపురం ఎయిర్ పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు 1వ తేదీన ప్రధాని మోదీ భోగాపురం ఎయిర్ పోర్టును ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. విద్యార్థులు కష్టపడకుండా.. ఇష్టపడి చదవాలని... ఐదేళ్లు కష్టపడి చదివితే పెద్ద పెద్ద పరిశ్రమల్లో (తరువాయి 7వ పేజీలో)

# మోడీ ప్రభుత్వం మీద బీజేపీ అగ్ర నేత సంచలన వ్యాఖ్యలు !

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇపుడు అన్ని విధాలుగా సంకట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒక వైపు పార్లమెంట్ లో విపక్షాలు ఆందోళనలు బయట చూస్తే కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో సీజేపీ జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విపక్షాల డిమాండ్లు చూసినా సీజేపీ నుంచి వస్తున్న డిమాండ్లు చూసినా కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ధర్మేంద్ర ప్రధాన్ ని తప్పించాలనే ఉంటున్నాయి. ఇది తప్ప మిగిలినది ఏదైనా అని ప్రభుత్వం అంటోంది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే అసలు ఈ నెల 20న పార్లమెంట్ మార్చ్ కి సీజేపీ పిలుపు ఇచ్చింది కూడా కేంద్ర మంత్రి రాజీనామా కోసమే. దాని కోసం అప్పటికి ఇరవై రోజులుగా సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ అమరణ దీక్ష చేస్తూ వచ్చారు. ఆనాడే ధర్మేంద్ర ప్రధాన్ ని తప్పించి ఉంటే పార్లమెంట్ మార్చ్ అన్న సమస్యే లేదని కూడా అంటున్నారు. ఇలా ఇపుడు బీజేపీ పెద్దలు అనేక విధాలుగా సమస్యలతో సతమతం అవుతున్న వేళ సొంత పార్టీ నుంచే షాక్ తగిలింది. బీజేపీ అగ్రనేత, మాజీ కేంద్ర మంత్రి మురళీ మనోహర్ జోషి ఢిల్లీలో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. పరీక్షా వ్యవస్థపై ఆందోళన చెందుతున్న విద్యార్థుల డిమాండ్లు సమంజసమని ఆయన మద్దతు ఇవ్వడం విశేషం.

# భారత్‌లో సముద్రంపై 60 కిలోమీటర్ల మెగా డ్యామ్..

భారతదేశ ఇంజినీరింగ్ చరిత్రలోనే ఇప్పటివరకు చేపట్టిన అత్యంత సాహసోపేతమైన, భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌కు గుజరాత్ వేదిక కాబోతోంది. అరేబియా సముద్ర తీరంలో ఉన్న గల్ఫ్ ఆఫ్ ఖంభాత్ పై సుమారు 60.13 కిలోమీటర్ల పొడవైన భారీ సముద్ర డ్యామ్ నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. 'కల్పసర్' పేరిట ప్రతిపాదించిన ఈ మెగా ప్రాజెక్ట్ అంచనా వ్యయం దాదాపు రూ.1.33 లక్షల కోట్లు. ఇది పూర్తయితే ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర డ్యామ్‌లలో ఒకటిగా రికార్డు సృష్టిస్తుంది. దశాబ్దాల కల.. నెదర్లాండ్స్ సాంకేతిక సహకారం ఈ ప్రాజెక్ట్ ఆలోచన కొత్తదేమీ కాదు. 1955లోనే ఒక డచ్ సంస్థ దీనిని ప్రతిపాదించింది. అయితే సముద్రపు అలల తీవ్రత, సాంకేతిక సవాళ్లు, భారీ వ్యయం కారణంగా ఇది దశాబ్దాల పాటు పట్టాలెక్కలేదు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు మళ్లీ తీవ్రమైన కదలిక వచ్చింది. మే నెలలో ప్రధాని నరేంద్ర మోదీ నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా సముద్ర డ్యామ్‌ల నిర్మాణంలో విశేష అనుభవం కలిగిన నెదర్లాండ్స్ నిపుణులు ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు అంగీకరించారు. చట్టం నుంచి చర్చల వరకు వరుస నిర్ణయాలు ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు గల్ఫ్ ఆఫ్ ఖంభాత్ ప్రాంతంలో నర్మదా, తాపి, సబర్మతి, మహి వంటి ప్రధాన జీవనదులు అరేబియా సముద్రంలో కలుస్తాయి. ఈ ప్రాంతాన్ని డ్యామ్ ద్వారా మూసివేసి, సముద్రపు ఉప్పునీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఉప్పునీరు కలవకుండా నిరోధించడం ద్వారా దాదాపు 10,000 మిలియన్ క్యూబిక్ మీటర్ల స్వచ్ఛమైన నీటిని నిల్వ చేసే భారీ తీరప్రాంత తీపి నీటి జలాశయం ఏర్పడుతుంది. గుజరాత్‌లోని సౌరాష్ట్ర, ఉత్తర గుజరాత్ ప్రాంతాలలో తీవ్రమైన తాగునీటి, సాగునీటి అవసరాలను ఇది శాశ్వతంగా తీరుస్తుంది. ఈ డ్యామ్‌పై రోడ్డు/రైలు మార్గం నిర్మించడం ద్వారా ఉత్తర గుజరాత్ నుంచి దక్షిణ గుజరాత్‌కు మధ్య ప్రయాణ దూరం ప్రస్తుతం ఉన్న 240 కిలోమీటర్ల నుంచి కేవలం 60 కిలోమీటర్లకు తగ్గుతుంది. ప్రయాణ సమయం, ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా, రవాణా సౌకర్యాలు పెరిగి పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేసినట్లవుతుంది. సాంకేతిక సవాళ్లు.. సముద్రపు అలల ఉధృతి ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అత్యంత క్లిష్టమైన అంశం




సముద్రపు అలల తీవ్రత. గల్ఫ్ ఆఫ్ ఖంభాత్‌లో అలలు ప్రతిరోజూ 36 అడుగుల (సుమారు 11 మీటర్లు) ఎత్తు వరకు ఎగిసిపడటం సాధారణం. ఇటువంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకుని సముద్రంపై సుదీర్ఘ డ్యామ్‌ను నిర్మించడం ఇంజినీర్లకు సవాలుతో కూడుకున్న పని. అందుకే తీరప్రాంత రక్షణ కట్టడాల్లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డచ్ నిపుణుల భాగస్వామ్యం ఈ ప్రాజెక్ట్‌కు అత్యంత కీలకంగా మారింది. కల్పసర్ ప్రాజెక్ట్ కేవలం నీటి నిర్వహణకు మాత్రమే పరిమితం కాకుండా ప్రాంతీయ అభివృద్ధి, రవాణా, పర్యావరణ పరిరక్షణలో కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ ప్రాజెక్ట్ గనుక విజయం సాధిస్తే, భారత్ తన ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై మరోసారి చాటిచెప్పడమే కాకుండా గుజరాత్ ఆర్థిక రూపురేఖలను సమూలంగా మార్చివేస్తుందనడంలో సందేహం లేదు.

వార్త

25-07-2026

# పార్లమెంట్ లో నీట్ గా వాయిదాల పర్వం

(1వ పేజీ తరువాయి) పేర్కొన్నారు. సమస్యల మీద సానుభూతి అవసరం: మురళీ మనోహర్ జోషి అయితే కేంద్ర ప్రభుత్వానికి మరో కీలక సూచన చేశారు. విద్యార్థుల ఆందోళనలను బలప్రయోగంతో కాకుండా సానుభూతితో పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ఇక పోలీసుల తీరుపై విమర్శలు చేశారు. నిరసనకారులపైన ముఖ్యంగా యువతులపై పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని మురళీ మనోహర్ జోషి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరచూ చెబుతూ వస్తున్న వికసిత్ భారత్ ని కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావనకు తీసుకుని వచ్చారు. విద్యార్థులపై ఈ విధమైన బలప్రయోగం ప్రభుత్వ ఆశయమైన వికసిత్ భారత్ అంటే సమగ్రమైన అభివృద్ధి చెందిన భారతదేశం నినాదానికి నష్టం అన్నారు. ఈ రకమైన ధోరణి సమాజంలోని పెద్ద వర్గాలను దూరం చేస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని పెద్దాయన హెచ్చరించారు. నీట్ పేపర్ లీకేజ్ వివాదం విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిల ఉంటే మురళీ మనోహర్ జోషి వ్యాఖ్యలను తక్కువగా అంచనా వేయరాదు అని అంటున్నారు. ఆయన బీజేపీ పునాదులలో ఒకరుగా ఉన్నారు. అంతే కాదు ఆయన బీజేపీకి జాతీయ అధ్యక్షుడిగా విశేష సేవలు అందించారు. అటల్ బిహారీ వాజ్ పేయి ప్రభుత్వంలో ఆయన కూడా విద్యా శాఖ మంత్రిగా పనిచేశారు. మోడీ ప్రధాని అయ్యాక 75 ఏళ్ళు దాటిన సీనియర్లు అంతా ఎన్నికా రాజకీయాల నుంచి తప్పుకోవాలన్న బీజేపీ కొత్త సూత్రానికి కట్టుబడి ఆయన 2019 నుంచి ఎన్నికలకూ పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటూ వస్తున్నారు. అయితే అపుడపుడు మాత్రం ప్రభుత్వ తీరు మీద ఆయన నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన విమర్శలు చేస్తున్నారు. తాజాగా మురళీ మనోహర్ జోషి విమర్శలు మాత్రం జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. అయితే విపక్షం మాత్రం నిరసనలు కొనసాగిస్తోంది. ఇదే పరిస్థితి రాజ్యసభలోనూ ఉంది. చట్టం నుంచి చర్చల వరకు వరుస నిర్ణయాలు దీని మీద ఎన్డీయే ప్రభుత్వం అయితే మండిపడుతోంది. కాంగ్రెస్ పార్టీ కేవలం నీట్ అంశంపై నిరసన మాత్రమే చేస్తోందని చర్చ జరగాలని కోరుకోవడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. మరో కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ప్రతిపక్షాల తీరును తీవ్ర బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రతిపక్షాలు చర్చను కోరుకోవడం లేదని సభ సజావుగా సాగడానికి కూడా సహకరించడం లేదని ఆయన ఆరోపించారు. మొదట కాంగ్రెస్ నీట్ అంశంపై చర్చను డిమాండ్ చేసిందని నీట్ పేపర్ లీక్‌తో సహా అన్ని అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పందించిందని ఆయన చెప్పారు. అయితే ఇప్పుడు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలనే కొత్త షరతును కాంగ్రెస్ పెట్టిందని నడ్డా మండిపడ్డారు. – ఫైర్ బ్రాండ్ రోజా సైలెంట్...నగరిలో ఏమి జరుగుతోంది ? ఇదే తీరు కొనసాగుతుందా : పార్లమెంట్ ఆగస్టు 13 దాకా కొనసాగుతుంది. ఇందులో శని ఆదివారాలు ఇతర సెలవులు పోతే పని దినాలు తక్కువగానే ఉన్నాయి. మొదటి వారం అంతా నీట్ నిరసనతోనే సరిపోయింది అని అంటున్నారు. మిగిలిన రెండు వారాలలో అయినా అర్ధవంతమైన చర్చ సాగుతుందా లేదా అన్నది అంతా చూస్తున్నారు. ఇదిలా ఉంటే నీట్ సహా ఇతర సమస్యల మీద చర్చిస్తామని ప్రభుత్వం అంటే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అని విపక్షం అంటోంది. దీంతో పీటముడి బిగుస్తోంది.

# పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలకు అన్న క్యాంటీన్లను వేదికగా చేసుకోండి

**కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



కాకినాడ సిటీ జూలై 24 జి ఎస్ బి వార్త : పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభ సందర్భాలను ఆడంబరంగా జరుపుకోవడం కంటే ప్రభుత్వ అన్న క్యాంటీన్లలో అన్నదానం నిర్వహించి నిరుపేదలకు భోజనం అందించడం గొప్ప సేవ అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అన్నారు. అన్న క్యాంటీన్లను ప్రజలు తమ కుటుంబ శుభకార్యాలకు సేవా వేదికగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం డెయిరీ ఫారం అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా సందర్శించిన కమిషనర్ క్యాంటీన్‌లోని సేవలు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, సిబ్బంది పనితీరును పరిశీలించారు. టీవీ, కంప్యూటర్ వ్యవస్థల్లో ఉన్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహారం రుచి, నాణ్యత, సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్యాంటీన్‌లో పరిశుభ్రత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని కమిషనర్ తెలిపారు. టేబుళ్లను తరచూ శుభ్రం చేయడం, మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించడం, ప్లేట్లను వేడి నీటితో శుభ్రపరచడం వంటి చర్యలతో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా దాత గుప్త మాట్లాడుతూ తన కుమారుడి పచ్చి గోళ్ళ అయ్యప్ప పుట్టినరోజు రేపు 25న సందర్భంగా అన్న క్యాంటీన్‌కు వచ్చే వారందరికీ భోజనాన్ని స్పాన్సర్ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా కుటుంబ సభ్యుల పుట్టినరోజుల సందర్భంగా ఇదే విధంగా అన్నదానం నిర్వహించానని, అన్ని దానాల్లో అన్నదానమే శ్రేష్ఠమనే నమ్మకంతో ఈ సేవ చేస్తున్నానని చెప్పారు. గుప్త సేవా భావాన్ని కమిషనర్ అభినందించారు. హోటళ్లలో వేడుకలకు వేలాది రూపాయలు ఖర్చు చేసే బదులు అదే మొత్తంతో అన్న క్యాంటీన్లలో వందల మందికి భోజనం పెట్టవచ్చని పేర్కొన్నారు. ఇంట్లో విందులు ఏర్పాటు చేయడం కంటే అన్న క్యాంటీన్లలో అన్నదానం చేయడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరుతుందని, దాతలకు కూడా ఆత్మసంతృప్తి లభిస్తుందని అన్నారు. సమాజంలో మరింత మంది తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర ప్రత్యేక సందర్భాలను అన్న క్యాంటీన్లలో అన్నదానం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలుగా మార్చుకోవాలని, పేదల ఆకలి తీర్చడం కంటే గొప్ప దానం లేదని కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ

గోకవరం జులై 24 జి స్ బి వార్త : గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి కరిబండి విష్ణుమూర్తి మరియు కరిబండి నాగేశ్వరరావు సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి కి స్థానిక ఎల్ఐసి ఏజెంట్లు కరి బండి విష్ణుమూర్తి మరియు కరిబండి నాగేశ్వరావు గారు రోగుల అవసరాల నిమిత్తము సీలింగ్ ఫ్యాన్లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ రామలక్ష్మి డాక్టర్లు మరియు నర్సులు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు అల్లాడ అరుణకుమారి మరియు పెట్టా అరుణ్ పాల్గొన్నారు



# "ప్రతి బిడ్డకూ తల్లికి వందనం... గిరి పుత్రులకు అండగా ఉంటా"

**- నారా లోకేష్ కు జ్యోతుల నవీన్ అభినందనలు**



రాజమండ్రి, జూలై 24 జీఎస్బీ వార్త : పోలవరం జిల్లా పర్యటన ముగించుకుని తిరిగి వెళుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాజమండ్రి విమానాశ్రయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మంత్రి నారా లోకేష్ తో పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్న తీరును ప్రత్యేకంగా ప్రస్తావించారు. తల్లికి వందనంపై ప్రశంసలు "ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద నేరుగా తల్లుల ఖాతాలోనే డబ్బు జమ చేయడం చారిత్రాత్మక నిర్ణయం. ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిజమైన భరోసా ఇస్తుంది. చదువు కోసం తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించి, ప్రతి బిడ్డ బడికి వెళ్లేలా చేసే గొప్ప కార్యక్రమం ఇది" అని జ్యోతుల నవీన్ కొనియాడారు. విద్యలో విప్లవం నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, ఉపాధ్యాయుల శిక్షణ, సిలబస్ ఆధునీకరణ వంటి సంస్కరణలు వేగంగా అమలవుతున్నాయని అన్నారు. "విద్యతోనే భవిష్యత్తు మారుతుందని నమ్మే నాయకుడు నారా లోకేష్. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని పేర్కొన్నారు. గిరి పుత్రులకు అండ పోలవరం జిల్లా పర్యటనలో గిరిజన ప్రాంతాలను సందర్శించిన నారా లోకేష్, గిరి పుత్రుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల్లో గిరిజన విద్యార్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఈ హామీపై జ్యోతుల నవీన్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా, పారదర్శక పాలనకు ప్రతీకగా పని చేస్తున్నారని, టిడిపి కార్యకర్తలందరూ ఆయన నాయకత్వంలో కష్టపడి పని చేస్తామని జ్యోతుల నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్రగడ సమాధి సందర్శించిన మంద కృష్ణ మాదిగ



జగ్గంపేట జూలై 24 జి ఎస్ బి వార్త : మాజీ మంత్రి కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మ నాభం సమాధికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# శ్రీ విజయ దుర్గ అమ్మవారికి సారె

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు**



ఐ. పోలవరం జులై 25( జియస్ బి వార్త)ఐ పోలవరం మండలం కొమరగిరి కోలవారి మెరక లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించిన ప్రభుత్వ విప్ ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు దంపతులు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరి ప్రార్థించారు.

# వనదుర్గమ్మ ఆలయంలో వైభవంగా "ఖడ్గమాల" పూజలు

## ఘనంగా చండీ హోమం

**హోమం నందు పాల్గొన్న దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్**

అన్నవరం,(జి ఎస్ బి వార్త), జులై - 24. : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం రత్నగిరి కొండపై వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం ఖడ్గమాల పూజలు,చండీహోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. నూతన ఆర్జిత సేవగా ప్రారంభమైన ఖడ్గమాల పూజలు ఉదయం 7.30 నుండి 8.30 వరకూ నిర్వహించారు. 1116/- రూపాయల టిక్కెట్ రుసుముతో పలువురు భక్తులు ఖడ్గమాల పూజలలో పాల్గొన్నారు. పూజలు అనంతరం వారందరికీ అమ్మవారి రాగి రూపు,కంకణం,అమ్మవారి కుంకుమ,శేషవస్త్రం, 250 గ్రాముల పులిహోర ప్రసాదంగా అందజేశారు. అనంతరం ఉదయం 9 గంటలకు అమ్మవారికి చండీహోమం ప్రారంభించారు. ఈసందర్బంగా పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం,మండపారాధన,అమ్మవారికి మూల మంత్ర జపములు,సప్తశతి పారాయణములు నిర్వహించారు. హోమం వద్ద విశేష పూజలు అనంతరం ఉదయం 11 గంటలకు అర్చకులు, ఋత్వికులు, దేవస్థానం చైర్మన్ రోహిత్ హోమ గుండంలో పవిత్ర ద్రవ్యాలు సమర్పించి చండీహోమానికి ఘనంగా పూర్ణాహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ప్రయాగ రాంబాబు, వ్రతపురోహితులు మరియు వేదపండితులు,ఋత్విక బృందం తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, స్థానిక కూటమి ప్రభుత్వ నాయకులు వీర్ల సూరిబాబు,ప్రముఖులు, అధికారులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# "ఒక నెల -- ఒక గ్రామం, నాలుగు సందర్శనలు"

**ప్రజల నుంచి భారీ స్పందన**

**అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



ఐ. పోలవరం జులై 25 ( జియస్ బి వార్త) : ఐ. పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు , జాయింట్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు జాయింట్ కలెక్టర్ ఇతర జిల్లా అధికారులతో కలిసి స్వీకరించి పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి, అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలనను అందించేందుకు కట్టుబడి ఉ ఒదన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం "ఒక నెల -- ఒక గ్రామం, నాలుగు పర్యటనలు" వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ మాట్లాడుతూ, మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను జిల్లా, మండల స్థాయి అధికారులు పరస్పర సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు సహకారంతో ముమ్మిడివరం నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కారం తమన్న దొర జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**కారం తమన్న దొర విగ్రహాన్ని రంపచోడవరం ఐటీడీఏ ఎదురుగా ఏర్పాటు చేయాలి.**

**ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్.**



దేవీ పట్నం,జులై/24జి స్ బి వార్త : కారం తమ్మన్న దొర జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ...తొలి స్వాతంత్ర సమరయోధుడు కారం తమ్మన్న దొర 147 వ వర్ధంతి సందర్భంగా పోలవరం జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించామని తెలిపారు. కారం తమ్మన్న దొర 1839 నుండి 1879 సంవత్సరాల మధ్య కాలంలో ప్రస్తుతం పోలవరం జిల్లా,రంపచోడవరం కేంద్రంగా ఆదివాసీలపై బ్రిటిష్ వాళ్ల చేస్తున్న దోపిడి,దౌర్జన్యాలకు,అఘాయిత్యాలకు వ్యతిరేకంగా రంప పీతూరుకు నాయకత్వం వహించి బ్రిటిష్ వాళ్లను భారతదేశం నుండి తరిమికొట్టడంలో కీలకపాత్ర పోషించారన్నారు. కారం తమన్న దొర ది ప్రస్తుతం పోలవరం జిల్లా,రంపచోడవరం మండలం,బందపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ పోరాటయోధుడు తొలి స్వాతంత్ర సమరయోధుడు కావున ఈయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని మరియు కారం తమన్న దొర విగ్రహాన్ని రంపచోడవరం ఐటీడీఏ ఎదురుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నేటి తరం యువతీ యువకులకు కారం తమ్మన్న దొర జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం అన్నారు. కావున నేడు ఆదివాసీ చట్టాలు రాజ్యాంగ హక్కులు పరిరక్షణ కోసం ఆదివాసీ యువతీ యువకులు శాంతియుత ఉద్యమాలకు మరో రంప పిత్నరీరుకు మలిదస ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ జిల్లా అధ్యక్షులు మడకం బంగారు బాబు,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,పచ్చుకూరి అర్జునుడు,శారపు కామేష్ దొర, మొదలైన వారు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (పిటీఏ)



ఐ. పోలవరం జులై 24( జియస్ బి వార్త) ఐ. పోలవరం స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా లిమెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (పిటీఏ)సమావేశం పాఠశాల ఉపాధ్యాయురాలు జి భాగ్య సత్య లక్ష్మి నిర్వహించారు ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో బాగా చదువుకోని తల్లి తండ్రులు సమాజనికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విద్యార్థినులతో ఆత్మీయంగా ముఖాముఖి

### ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



ఐ. పోలవరం జులై 25( జియస్ బి వార్త) : ఐ. పోలవరం మండలం, ఐ. పోలవరం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఈరోజు కూటమి ప్రభుత్వం విద్యార్థినుల కోసం పంపిణీ చేసిన వివిధ రకాల వసతి సామగ్రి, దినసరి అవసరాల వస్తువులను ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆర్డీఓ , సర్కిల్ ఇన్స్పెక్టర్ , ఐ. పోలవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు , ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి విద్యార్థినులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు విద్యార్థినులతో ఆత్మీయంగా ముఖాముఖి సమావేశమై వారి విద్యాభ్యాసం, వసతి, భోజనం, ఆరోగ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. వసతి గృహంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా, సిబ్బంది నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని విద్యార్థినులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ రోజు అందిస్తున్న మెనూ గురించి వివరాలు తెలుసుకుని, వంటశాలను సందర్శించి భోజనం నాణ్యతను, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. అలాగే విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యారంగంలో నాణ్యత పెంపు, ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల అభివృద్ధికి పలు సంస్కరణలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన భోజనం, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# గండేపల్లి మండలంలోని మహిళలకు కంబాల కానుక..

### 1,000 మందికి ఉచిత పట్టు చీరలు పంపిణీ





జగ్గంపేట జూలై 24 జీఎస్బి వార్త : కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం, గండేపల్లి మండలం రామయ్య పాలెం, సుబ్బయ్య పేట గ్రామాలలో గురువారం రాత్రి నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆయా గ్రామాల మహిళలు హారతులతో స్వాగతం పలికారు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, మండల కేంద్రం నుంచి ప్రాంగణం వరకు బైక్లతో ర్యాలీగా తరలించి, పూలమాలలతో సత్కరించారు. ఆయా గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు రామయ్య పాలెంలో 500, సుబ్బయ్య పేట గ్రామంలో 500 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత పాల్గొన్నారు.

# రత్నగిరిపై ఘనంగా శ్రీమన్నారాయణుని సంపూర్ణ పారాయణ.




అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 24 : శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరిపై శుక్రవారం శ్రీమన్నారాయణుని సంపూర్ణ పారాయణ అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెనుగొండ రోహిణి మరియు పచ్చిగోళ్ళ జ్యోతి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ పారాయణ సాయంత్రం 4 గంటల వరకు నిరంతరాయంగా సాగింది. శ్రీమన్నారాయణుని నామస్మరణతో రత్నగిరి ప్రాంగణాలు పులకరించాయి. ఆ శబ్దంతో భక్తజనం మంత్రముగ్ధులయ్యారు. ఈ విశేష కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండీ సుమారు 300 మంది స్త్రీమూర్తులు పాల్గొని, శ్రీమహావిష్ణువు సేవలో తరించారు. రోజంతా శ్రీమన్నారాయణ నామస్మరణలతో రత్న, సత్యగిరులు ఆధ్యాత్మిక, శోభాయమానంగా దర్శణమిచ్చాయి. కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. పారాయణ కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# సత్యదేవుని వ్రతమండపాలు పరిశీలించిన ఈఓ

### పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలే - ఈఓ నల్లం సూర్య చక్రధరరావు



అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 24 : దేవస్థానంలోని సత్యదేవుని వ్రతమండపాలను శుక్రవారం ఈఓ సూర్య చక్రధరరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. కొన్ని చోట్ల పరిశుభ్రత లోపించడంతో పద్మావతి కాంట్రాక్టు సూపర్వైజర్లపై ఈఓ మండిపడ్డారు. శానిటరీ కాంట్రాక్టర్ కు ప్రతీ నెలా సుమారు కోటి రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ, వ్రతమండపాల ప్రాంగణాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని ఆయన సహించలేకపోయారు. దీనిపై తక్షణమే శానిటరీ విభాగ అధికారులను వ్రతమండపాల ప్రాంతానికి రప్పించి "గట్టిగా కోటింగ్ " ఇచ్చారు. ఎంతో భక్తిప్రపత్తులతో స్వామివారి వ్రతం ఆచరించుటకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, మండపాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని "హుకుం" జారీచేసారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణం చెత్త తొలగించి, వ్రతమండపాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఈఓ చక్రధరరావు దేవస్థానం శానిటరీ అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

# సూర్యనారాయణమూర్తి ఆలయ అభివృద్ధి దాతలను గుర్తించండి

### ద్వారంపూడి వెంకటరెడ్డి ఆగ్రహం



పెదపూడి జూలై 24 జి ఎస్ బి వార్త : గొల్లలమామిడాడ శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయ అభివృద్ధిలో దాతలుగా సేవలందించిన వారిని సముచితంగా గుర్తించాలని, రాజకీయ కక్షలతో శిలాఫలకాలను పగలగొట్టడం సరికాదని ప్రముఖ దాత ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు అమ్మిరెడ్డి తమ్ముడు) డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియా ద్వారా పలు వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. గతంలో తమ అన్నయ్య కీర్తిశేషులు ద్వారంపూడి అమ్మిరెడ్డి స్వామివారి మూలవిగ్రహానికి సుమారు కేజీ బరువు గల బంగారు కిరీటాన్ని బహుకరించారనిగుర్తుచేశారు. 2016-17 కాలంలో దేవస్థాన కమిటీ ప్రతిపాదన మేరకు, ధర్మకర్త శ్రీనివాస బాలకృష్ణారెడ్డి సంప్రదింపులతో ?6,50,000 సొంత ఖర్చుతోగోపురంఎదురుగాఏడుగుర్రాలసూర్యనారాయణ స్వామి విగ్రహాన్ని తయారు చేయించినట్లు తెలిపారు. 2018 జనవరి 24న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ప్రారంభించారని, ఆ సమయంలో పెద్దల సమక్షంలో దాతగా తన పేరు, అన్నయ్య పేరు కలిసి వచ్చేలా శిలాఫలకం ఏర్పాటు చేశారని వివరించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో (2018లో) జరిగిన ఈప్రారంభోత్సవాన్ని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా చిత్రీకరించడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. సోమవారం రాత్రి టిడిపి నాయకుడు గోపి ఇద్దరు వ్యక్తులతో వచ్చి ఆ శిలాఫలకాన్ని పగలగొట్టించారని, ఈ చర్యకు పాల్పడిన వారికి సూర్యనారాయణ స్వామివారే తగిన శాస్తి చేస్తారని పేర్కొన్నారు.??చుట్టుపక్కల గ్రామాల్లో అనేక విరాళాలు ఇచ్చామని, విగ్రహ దాతలకు, వ్యవస్థాపకులకు తేడా తెలియని కొందరు కావాలనే రచ్చ చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగాఆయనపలుఅంశాలనుప్రశ్నించారు:పంచాయతీ, ప్రభుత్వ నిధులతో నిర్మించిన రామాలయం కాంప్లెక్స్కు మూలరెడ్డి పేరు ఎలా పెడతారు? దానికి కొవ్వూరి బసివిరెడ్డి పేరు పెట్టాలి కదా?మార్కెట్ వద్ద షాపులకు అడ్డుగా, తీర్థం లైటింగ్ సమయాల్లో మరియు ట్రాఫిక్కు ఇబ్బంది కలిగించేలా విగ్రహాల కోసం రెండు దిమ్మలు వేయించడం తప్పు కాదా??"మనం మర్చిపోయినా భగవంతుడు మర్చిపోడు, ప్రతిదానికీ కాలమే సమాధానం చెబుతుంది" అని పేర్కొంటూ గొల్లలమామిడాడ ప్రజలు ఈ వాస్తవాలను ఆలోచించాలని ద్వారంపూడి వెంకటరెడ్డి కోరారు.

# ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0

కొత్తపల్లి రాజు గారి తోట మోడల్ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఎం సి చైర్మన్ దిండి రాజు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు విడివిడిగా సమావేశమై విద్యార్థుల ప్రగతిని వివరించారు. అనంతరం జరిగిన సభలో చైర్మన్ దిండి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల్ని చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు ఉపాధ్యాయ సమావేశం నిర్వహించడం మంచి పరిణామం అని కొనియాడారు. ఈ సమావేశం లో గౌరవ మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి బి గౌరమ్మ మాట్లాడుతూ ఈ సమావేశానికి తల్లిదండ్రులు ఎక్కువ సంఖ్యలో హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశానికి ఎస్ఎంసి వైస్ చైర్మన్ గౌతమి, ఎస్ఎంసి సభ్యులు ,అడబాల సింగరయ్య, దిండి ప్రసాదరావు గారు, బలసా సునీల్, మల్లపురెడ్డి ఈశ్వరరావు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కూటమి నేతలు హాజరయ్యారు.



# కాశీ వారాహి అమ్మవారి వైభవం

### నవరాత్రి ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు



కరప జూలై 24 జి ఎస్ బి వార్త : తూర్పు గోదావరి జిల్లా కరప మండలం కొరిపల్లె గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన కాశీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగాబి జరుగుతున్నాయి. గత నెల 15వ తేదీన ప్రారంభమైన ఈ నవరాత్రులకు ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.?అయోధ్యా రాముని విగ్రహాన్ని చెక్కిన శిల్పి చేతుల మీదుగానే ఇక్కడి 6 అడుగుల కాశీ వారాహి అమ్మవారి విగ్రహాన్ని అత్యంత శక్తివంతంగా, సుందరంగా తయారు చేయించారు. నవరాత్రుల సందర్భంగా ప్రతి శుక్రవారం వేలాది మంది మహిళలతో శ్రీ చక్ర కుంకుమార్చనలు, కంకణ ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజలకు ఎలాంటి టికెట్లు లేకపోవడం, ఉచితంగానే కంకణాలు, కుంకుమార్చన పూజా సామగ్రి అందించడం విశేషం. ఉత్సవాల్లో భాగంగా పాల్గొన్న మహిళలకు సుమారు 10,000 పైగా చీరలను బహుకరించారు. వివాహం కావాల్సిన యువతీ యువకుల కోసం 7, 9 మరియు 11 వారాల ప్రత్యేక కంకణ ధారణ నియమాన్ని ప్రారంభించారు. సమాజంలో ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని, లోక కళ్యాణం కోసమే ఈ ఉత్సవాలను, కాశీ వారాహి అమ్మవారి ప్రతిష్టను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వర్షం పడుతున్నప్పటికీ భక్తులు ఏమాత్రం వెనుకాడకుండా అమ్మవారి దర్శనానికి క్యూ లైన్లలో వేచి ఉండడం విశేషం.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరం

### ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




కాకినాడ సిటీ జులై 24 జి ఎస్ ఎస్ బి వార్త : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో కీలకమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు. గురువారం జగన్నాథపురంలోని 'బచ్చు రామం మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హై స్కూల్', గాంధీనగర్లోని 'మహాత్మా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్' మరియు 'అన్నవరం సత్యదేవ ఉమెన్స్ జూనియర్ కాలేజీ'లలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కొండబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, క్రమశిక్షణ, నైతిక విలువలు మరియు వ్యక్తిత్వ వికాసానికి తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ అత్యవసరమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు సమాజానికి మంచి పేరు తేలాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిలో ఉన్న దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నేరుగా ముచ్చటించి పాఠశాల అవసరాలు, విద్యార్థుల సంక్షేమం మరియు విద్యా ప్రమాణాల పెంపుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఈజూ సుబ్బారావు, రవి, ప్రధానోపాధ్యాయులు రాధా, సత్యనారాయణ రాజు, ధన కృష్ణ, ప్రముఖ నాయకులు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, గదుల సాయిబాబా, చొక్కా గిరి, జొన్నాడ వెంకట రమణ, కొప్పిశెట్టి చంద్రమౌళి, మైలపిల్లి విద్యా సాగర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడలో "భామ - సత్యభామ మిలటరీ ఫ్యామిలీ రెస్టారెంట్" ఘన ప్రారంభం!

కాకినాడ సిటీ జూలై 24 జి ఎస్ బి వార్త : స్మార్ట్ సిటీ కాకినాడలో భోజన ప్రియుల కోసం మరొక నూతన ఫ్యామిలీ రెస్టారెంట్ అందుబాటులోకి వచ్చింది. స్థానిక జన్మభూమి పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "భామ - సత్యభామ మిలటరీ ఫ్యామిలీ రెస్టారెంట్" ను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు నందకిషోర్, సాయిరాం, శ్రీను మాట్లాడుతూ రోజురోజుకూ విస్తరిస్తున్న కాకినాడ నగరంలో ఎన్నో కార్పొరేట్ సంస్థలు కొలువుదీరుతున్నాయని, వాటికి సరిసమానంగా కుటుంబ సమేతంగా ప్రశాంతమైన వాతావరణంలో రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదించేలా ఈ రెస్టారెంట్ను రూపుదిద్దామని తెలిపారు. సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ వంటకాలతో పాటు కారంచారైన ఆంధ్ర శైలి రుచులు సరికొత్త హంగులతో లభిస్తాయి. కుటుంబ సభ్యులందరూ కలిసి కూర్చుని హాయిగా భోజనం చేసేందుకు అనువైన కార్పొరేట్ స్థాయి వాతావరణం. కాకినాడ నగర ప్రజలు, భోజన ప్రియులు ఒకసారి తమ రెస్టారెంట్ను సందర్శించి ఆతిథ్యాన్ని స్వీకరించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు.





# సినీ కబుర్లు

## ‘చెన్నై లవ్ స్టోరీ’ మూవీ రివ్యూ

‘చెన్నై లవ్ స్టోరీ’ మూవీ రివ్యూ నటీనటులు: కిరణ్ అబ్బవరం- శ్రీ గౌరీప్రియ- త్రిగుణ్- సిరి హనుమంతు-మహిందర్- కరుణ్ కుమార్-దేవీప్రసాద్-ప్రమోదిని తదితరులు సంగీతం: మణిశర్మ ఛాయాగ్రహణం: డేనియల్ విశ్వాస్ కథ: సాయిరాజేష్ స్క్రీన్ ప్లే: సాయి రాజేష్-రవి నంబూరి నిర్మాతలు: ఎస్కేఎన్-సాయిరాజేష్ మాటలు-దర్శకత్వం: రవి నంబూరి ‘బేబి’ చిత్రంతో సంచలనం రేపిన సాయి రాజేష్.. ఈసారి కథ-స్క్రీన్ ప్లే అందిస్తూ.. రవి నంబూరి దర్శకత్వంలో.. ఎస్కేఎన్ తో కలిసి నిర్మించిన చిత్రం.. చెన్నై లవ్ స్టోరీ. కిరణ్ అబ్బవరం-శ్రీ గౌరీ ప్రియ జంటగా తెరకెక్కిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ‘బేబి’లా ఇదీ మెప్పించేలా ఉందా? తెలుసుకుందాం పదండి. కథ: నివేదిత అలియాస్ నివి (శ్రీ గౌరీప్రియ).. అజయ్ (త్రిగుణ్) ప్రేమించి పెళ్లికి సిద్ధమవుతారు. కానీ వివాహానికి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాక అజయ్.. ఈ పెళ్లి ఇష్టం లేదని వెళ్లిపోతాడు. దీంతో నివి భగ్న ప్రేమికురాలిగా మారిపోయి చెన్నైలో నిస్సారంగా జీవితాన్ని గడుపుతుంటుంది. అప్పుడే తన జీవితంలోకి స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) వస్తాడు. తన వల్లే మళ్లీ నివిలో మార్పు వచ్చి తన జీవితం ఆశాజనకంగా మారుతుంది. స్టీవెన్ పట్ల ఆకర్షితురాలై నివి తనతో పెళ్లికి సిద్ధమవ్వగా.. అప్పుడే ఒక అనూహ్య పరిణామం జరుగుతుంది. అదేంటి.. దారి పర్యవసనాలేంటి.. చివరగా నివి-స్టీవెన్ జీవితాలు ఎలాంటి మలుపు తీసుకున్నాయి.. అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ: ‘చెన్నై లవ్ స్టోరీ’లో హీరో దర్శకుడు కావాలని ఆశపడే కుర్రాడు. ఐతే అతను రాసిన కథ చదివిన కథానాయిక.. అవన్నీ అనుకరణ లాగే ఉన్నాయని చెబుతూ.. ఇన్ని లక్షల మంది మనుషులున్నారు.. వాళ్లందరికీ ఒక్కో కథ ఉంటుంది.. మరి నువ్వు ఏ కథ చెప్పాలనుకుంటున్నావన్నదే నీ ప్రత్యేకతను చాటుతుందని అంటుంది. ‘చెన్నై లవ్ స్టోరీ’ కథ కూడా మనం ఎప్పుడూ చూసే ఒక సగటు ప్రేమకథ కాదు. ‘బేబి’లో ఈ తరం యువత ఆలోచనలకు అద్దం పట్టేలా.. ఇప్పటి ప్రేమ వ్యవహారాలను కళ్లకు కట్టేలా.. బాగా సేలబిలిటీ ఉన్న కథను చెప్పి బాక్సాఫీస్ పంట పండించుకున్న సాయిరాజేష్.. ‘చెన్నై లవ్ స్టోరీ’లో అందుకు పూర్తి భిన్నమైన దారిలో ప్రయాణం చేశాడు. ఒక స్వచ్ఛమైన ప్రేమకథను నిజాయితీగా తెరపై ప్రెజెంట్ చేస్తూ ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశాడు. పైన చెప్పినట్లు ‘బేబి’లా ఇది సేలబిలిటీ ఉన్న.. పెద్ద చర్చకు దారి తీసే సినిమా కాదు. కానీ ఈ రోజుల్లో ఇలాంటి ప్యూర్ లవ్ స్టోరీ మాత్రం అరుదే. ఇలాంటి కథతో మూడు గంటల పాటు ప్రేక్షకులను కూర్చోబెట్టగలగడం విశేషమే. ప్రేమకథలు ఎప్పుడైనా సమాజంలోని పరిస్థితులకు అద్దం పట్టేలా ఉంటేనే ప్రేక్షకులకు కనెక్ట్ ఎక్కువ అవుతాయి. ఘాటు ముద్దులు.. ఇంటిమేట్ సీన్లతో ప్రేమకథలు నిండిపోతున్న ప్రస్తుత స్పీడ్ యుగంలో హీరోయిన్ని ఏమండీ అని సంబోధించే హీరో.. కొన్ని నెలల ప్రయాణంలో హీరోను సరిగా ముట్టుకోకుండానే ప్రేమలో పడి తనను పెళ్లి చేసుకుందామా అని అడిగే హీరోయిన్.. ఇలాంటి ఒక జంట మధ్య ప్రేమకథతో సినిమాను నడిపించాలంటే అది పెద్ద సాహసమే. కానీ చేసే ప్రయత్నంలో నిజాయితీ ఉంటే.. ప్రేక్షకులకు కొంచెం భిన్నమైన అనుభూతిని అందించాలనే తపన ఉంటే.. పాత్రల్లో జీవం ఉంటే.. వాటిని పోషించిన వాళ్లు మనసు పెట్టి నటిస్తే.. ఇలాంటి కథతోనూ ప్రేక్షకులను మెప్పించవచ్చని ‘చెన్నై లవ్ స్టోరీ’ రుజువు చేస్తుంది. ఇది కొత్త కథ అని.. ఇలాంటి పాత్రలు.. సిచువేషన్లు ఇంతకుముందు చూడలేదు అని చెప్పలేం. నిజానికి ఇది ఓల్డ్ స్కూల్ లవ్ స్టోరీలా అనిపిస్తుంది. హీరో హీరోయిన్ల పాత్రలు కూడా పాత రోజులను గుర్తుకు తెస్తాయి. ఈ రోజుల్లో ఇలా ఎవరుంటారు అనే ఫీలింగ్ కలుగుతుంది. కానీ ఔట్ డేట్ అనే ఫీల్ రాకుండా.. ట్రెండీ ట్రీట్మెంట్ తో ఈ కథను నడిపించారు సాయిరాజేష్-రవి నంబూరి. ఏ ప్రేమకథలో అయినా.. హీరో హీరోయిన్లు అనుకోకుండా కలవడం.. పరిచయం కాస్తా ప్రేమగా మారడం.. ఇద్దరూ పెళ్లికి రెడీ అవడం.. అంతలో ఒక మలుపు చోటు చేసుకోవడం.. ఇవన్నీ మామూలే. ‘చెన్నై లవ్ స్టోరీ’ కూడా ఇలాగే నడుస్తుంది. కానీ హీరో హీరోయిన్ల నేపథ్యం.. పాత్రల చిత్రణ.. వారికి ఎదురయ్యే సిచువేషన్లు.. వారి మధ్య కాన్వర్జేషన్లు.. ఆసక్తికరంగా సాగుతూ ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తాయి. పెద్దగా నాటకీయత లేకుండా సహజంగా.. ఆహ్లాదకరంగా సాగిపోయే సన్నివేశాలు-సంభాషణలు సినిమాకు ఆకర్షణ. ఈ పాత్రలు ఎలా ప్రవర్తిస్తాయి.. వీళ్లేం మాట్లాడకుంటారు.. దీని తర్వాత ఏం జరుగుతుంది అనే క్యూరియాసిటీ కలిగేలా కథనాన్ని నడిపించారు. ఏ హడావుడి లేకుండా సింపుల్ హీరోయిన్-హీరోలను పరిచయం చేశాక.. వారి మధ్య ప్రేమ బిల్డ్ అయ్యే సీన్లను కన్విన్సింగ్ గా తీర్చిదిద్దారు. తొలి గంటలో సరదాగా.. ఆహ్లాదకరంగా సాగిపోయే ‘చెన్నై లవ్




స్టోరీ’ మధ్యలో ఊహించని మలుపుతో ప్రేక్షకులను నివ్వెర పోయేలా చేస్తుంది. ఆ తర్వాత ఈ కథను ఎలా ముందుకు తీసుకెళ్తారో అనే అయోమయం నెలకొంటుంది. ఐతే తర్వాత వచ్చే ఇంకో మలుపును చూశాక ముగింపును ఊహించడం కష్టమేమీ కాదు. ఈ దశలో ‘చెన్నై లవ్ స్టోరీ’ కొంచెం నెమ్మదిస్తుంది. కథ పెద్దగా ముందుకు కదలక కొంత అసహనం కూడా కలుగుతుంది. ఇక్కడ సిల్లీగా అనిపించే కొన్ని సీన్లతో ‘చెన్నై లవ్ స్టోరీ’ కొద్దిగా ట్రాక్ తప్పినట్లు అనిపిస్తుంది. కానీ మళ్లీ హార్ట్ టచింగ్ ఎమోషన్లతో.. ఇంటెన్స్ సీన్లతో ‘చెన్నై లవ్ స్టోరీ’ గాడిన పడుతుంది. ఇలాంటి క్లాస్ లవ్ స్టోరీలోనూ ఒక మాస్ సీన్ తో ప్రేక్షకుల్లో ఉద్రేకం తీసుకురాగలగడం విశేషం. చివరి 20 నిమిషాల్లో భావోద్వేగాలను పీక్స్ కు తీసుకెళ్లారు. క్లైమాక్స్ బలమైన ముద్ర వేస్తుంది. హీరో పాత్ర ప్రవర్తనలో.. తన పాత్ర చిత్రణలో కొన్ని చోట్ల లాజిక్ మిస్సయినట్లు అనిపించినా.. అక్కడక్కడా ఆ పాత్ర అసహనం కలిగించినా.. మధ్యలో కొన్ని సన్నివేశాలు సహనాన్ని పరీక్షించినా.. ఈ లోపాలను మన్నించగల మంచి విషయాలు సినిమాలో ఉన్నాయి. ఓల్డ్ స్కూల్ సినిమాలా అనిపిస్తూనే.. ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని కలిగించడంలో ‘చెన్నై లవ్ స్టోరీ’ విజయవంతమైంది. నటీనటులు: ‘చెన్నై లవ్ స్టోరీ’కి లీడ్ పెయిర్ అతి పెద్ద ఆకర్షణ. కిరణ్ అబ్బవరం నిస్సందేహంగా కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చాడు ‘చెన్నై లవ్ స్టోరీ’లో. కొంచెం యాటిట్యూడ్ ఉన్న పాత్రలకు పేరుపడ్డ అతను.. ఇందులో అమాయకుడైన కుర్రాడిగా భలేగా ఒదిగిపోయాడు. స్టీవెన్ శంకర్ పాత్రను చూస్తున్న కొద్దీ ఇతను చాల్స్ మంచోడు.. అమాయకుడు.. తనదొక చిన్న ప్రపంచం అనే ఫీలింగ్ ప్రేక్షకుల మనసుల్లో బలంగా ముద్ర పడిపోయేలా చేయగలిగాడు. ఎమోషనల్ సీన్లలో కూడా మునుపటి కంటే చాలా బాగా చేశాడు. ఐతే పెర్ఫామెన్సులో కిరణ్ కంటే కూడా ఎక్కువ మార్కులు పడేది మాత్రం శ్రీ గౌరీప్రియకే. నివి పాత్రలో మెప్పించడం అంత తేలికైన విషయం కాదు. ఎంతో అనుభవమున్న నటిలా ఆ పాత్రను పండించింది శ్రీ గౌరీప్రియ. ఆర్టిస్టులు ఏడ్చినంత మాత్రాన ఎమోషనల్ సీన్లలో బాగా నటించినట్లు కాదు. ఆ బాధను ప్రేక్షకులు ఫీలయ్యేలా చేయగలగాలి. గౌరీప్రియ అదే చేసింది. ఇంటర్వెల్ కు ముందు-తర్వాతి సన్నివేశాల్లో.. చివరి 20 నిమిషాల్లో తన పెర్ఫామెన్స్ గుండెల్ని మెలిపెడుతుంది. గొప్ప అందగత్తెలా కాకుండా పాత్రకు తగ్గ సహజమైన అందం.. అప్పీయరెన్స్ తో ఆమె ఆకట్టుకుంది. అజయ్ పాత్రలో త్రిగుణ్ సటిల్ గా.. కొలిచినట్లు నటించాడు. హీరోయిన్ తల్లిదండ్రుల పాత్రల్లో ప్రమోదిని-దేవి ప్రసాద్.. మిగతా సహాయ పాత్రల్లో కరుణ్ కుమార్.. సిరి హనుమంతు.. మహిందర్.. ఇతర ఆర్టిస్టులు కూడా బాగా చేశారు. సాంకేతిక వర్గం: ‘చెన్నై లవ్ స్టోరీ’కి సాంకేతిక హంగులు బాగా కుదిరాయి. ఒక ప్రేమకథకు సంగీత పరంగా అవసరమైన బలాన్ని మణిశర్మ అందించాడు. చాలా ఏళ్ల తర్వాత తన ముద్రను చాటుతూ మంచి పాటలతో మెప్పించాడు. తొలి ప్రేమేం.. జిగితార.. కొయిల కొయిల.. ఈ మూడు పాటలూ వినసొంపుగా ఉన్నాయి. మిగతా పాటలూ ఓకే. మణిశర్మ నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకుంటుంది. డేనియల్ విశ్వాస్ విజువల్స్ సినిమాకు మరో ఆకర్షణ. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన మేర బాగా కుదిరాయి. ఇక కథా రచయిత సాయి రాజేష్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. రవి నంబూరితో కలిసి ఆయన అందించిన కథనం కొంచెం అటు ఇటుగా అనిపించినా.. మూడు గంటల నిడివిలో చాలా వరకు ప్రేక్షకులను కుదురుగా కూర్చోబెడుతుంది. రవి నంబూరి మాటలు బాగున్నాయి. డైలాగులు మరీ లోతుగా ఉండాలి.. పంచ్ ఉండాలి అని చూడకుండా.. సింపుల్ కాన్వర్జేషన్లతో సన్నివేశాలను నడిపించాడు. అతడి టేకింగ్ కూడా బాగుంది.

## 8 ఏళ్ల కఠిన శిక్షణ: నటనలో ఘట్టమనేని వారసుడి కసి- పట్టుదల!




తెలుగు సినీ పరిశ్రమలో ఘట్టమనేని కుటుంబానికి ఉన్న ప్రాధాన్యత, క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సూపర్‌స్టార్ కృష్ణ వారసుడిగా మహేష్ బాబు నేడు టాలీవుడ్ లో సూపర్‌స్టార్ గా ఏల్తున్నారు. ఇప్పుడు ఆ తర్వాతి జనరేషన్ లో వారసత్వాన్ని అందిపుచ్చుకుంటూ.. మహేష్ బాబు అన్నయ్య దివంగత రమేష్ బాబు తనయుడు ఘట్టమనేని జయకృష్ణ కథానాయకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కిన -శ్రీనివాస మంగాపురం- చిత్రం ద్వారా జయకృష్ణ వెండితెరకు పరిచయం అవుతున్నారు. ఇదే సినిమాతో రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ టాలీవుడ్ ఆరంగేట్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా జూలై 29న విడుదల కానున్న నేపథ్యంలో.. ఘట్టమనేని అభిమానులు జయకృష్ణలో అతడి తండ్రి రమేష్ బాబు ప్రతిరూపాన్ని చూసుకుంటూ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఆరోపణలు ఏదో స్టార్ కిడ్ హోదా ఉంది కదా అని తొందరపడకుండా... కథానాయకుడిగా మారడానికి జయకృష్ణ దాదాపు 8 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, కఠినమైన శిక్షణ తీసుకున్నారు. పరిశ్రమలోకి అడుగుపెట్టే ముందే నటన, డాన్స్, ఫైట్స్‌లో పూర్తిస్థాయిలో పట్టు సాధించారు. స్థానికంగానే కాకుండా ముంబైలోని -కాంత్- అనే ప్రైవేట్ కోచ్ వద్ద శిక్షణ పొందడంతో పాటు ప్రముఖ -ఆదిశక్తి- థియేటర్ గ్రూప్‌లో వర్క్‌షాప్‌లు చేశారు. అంతటితో ఆగకుండా అంతర్జాతీయ స్థాయిలో న్యూయార్క్‌లోని ప్రఖ్యాత -లీ స్ట్రాస్‌బర్గ్- ఫిల్మ్ అండ్ థియేటర్ ఇన్‌స్టిట్యూట్‌లో దాదాపు రెండేళ్ల పాటు నటనలో మెళకువలు నేర్చుకోవడం జయకృష్ణకు సినిమాపై ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తోంది." నటన - వినోద రంగంపై తనకున్న స్పష్టమైన దృక్పథాన్ని ఇటీవల ఇచ్చిన ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో జయకృష్ణ రివీల్ చేసారు. నటన అనేది కేవలం పుస్తకాల్లోనో.. స్కూళ్లలోనో నేర్చుకునే విద్య మాత్రమే కాదని.. అది అనుభవం - ఆత్మవిశ్వాసంతో రూపుదిద్దుకుంటుందని విశ్లేషించారు. ఎంతటి దిగ్గజ నటులైనా ప్రతి కొత్త పాత్రతో నిరంతరం నేర్చుకుంటూనే ఉంటారని పేర్కొన్నారు. యాక్టింగ్ స్కూళ్లలో పొందిన శిక్షణకు... నేరుగా షూటింగ్ సెట్‌లో కెమెరా ముందుకు వచ్చినప్పుడు ఉండే అనుభవానికి తేడా ఉన్నా... తాను తీసుకున్న గ్లోబల్ ట్రైనింగ్ తనలో కొండంత ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపిందని జయకృష్ణ తెలిపారు. కేవలం నటనపైనే కాకుండా స్క్రీన్ ప్రెజెన్స్.. యాక్షన్ సీక్వెన్సుల కోసం కూడా జయకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చిన్నప్పటి నుంచే ఉన్న ఆసక్తితో జిమ్నాస్టిక్స్, తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్‌లో తగిన నైపుణ్యం సాధించారు. అలాగే డాన్స్, యాక్షన్ కంపోజిషన్స్‌లో ప్రత్యేక శిక్షణ పొంది... ఒక పక్కా యాక్షన్ అండ్ ఎమోషనల్ హీరోకి కావలసిన అన్ని అర్హతలను సొంతం చేసుకున్నారు. పూర్తిస్థాయిలో సిద్ధమయ్యాకే ఇండస్ట్రీకి రావడం తన బాధ్యతగా భావించినట్లు ఈ డెబ్యూ హీరో వెల్లడించారు. తాత సూపర్‌స్టార్ కృష్ణ బాడీ లాంగ్వేజ్, శాంతం, మెస్మరైజ్ చేసే మేనరిజమ్స్ జయకృష్ణలో కనిపిస్తుండటంతో అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. బాబాయి మహేష్ బాబు అందించిన ప్రోత్సాహంతో.. అజయ్ భూపతి మేకింగ్ విజన్ తో వస్తున్న -శ్రీనివాస మంగాపురం- చిత్రం జయకృష్ణ కెరీర్‌కు సరైన పునాది వేస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. తన కష్టానికి ప్రతిఫలంగా జూలై 29న రాబోతున్న ఈ చిత్రం జయకృష్ణను టాలీవుడ్‌లో ఒక ప్రామిసింగ్ హీరోగా నిలబెడుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



రాయల్ ఆరెంజ్ చీర ఫోటోషూట్‌లో సిరి హనుమంతు అద్భుతంగా కనిపించాడు



స్రవంతి చోకరపు అద్భుతమైన చీర స్టైల్



ఆల్-బ్లాక్ దుస్తుల్లో అద్భుతమైన హుందాతనాన్ని ప్రదర్శిస్తున్న మృణాల్ ఠాకూర్

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Ukrainian Drones Hit Saint Petersburg Area, Triggering Warehouse Fire: Local Media



Moscow:Ukrainian drones hit a warehouse near Saint Petersburg early Friday, triggering a fire that sent smoke pouring over the historic city, according to local media and images on social media. The governor of the surrounding Leningrad region Alexander Drozdenko said earlier at least 50 Ukrainian drones had targeted the city, and the Wildberries retail giant -- whose sites have been targeted heavily over the past two weeks -- said two warehouses in the city had halted operations, without stating a reason.

## No Result and No System Should Cost a Life: Nora Fatehi Extends Support to Students



New Delhi:Actor Nora Fatehi extended her support to the students demanding accountability over irregularities in the NEET exam and applauded the bravery and resilience of the protestors.The students, joined by other supporters, have been protesting at Jantar Mantar since June 20, demanding the resignation of Union Education Minister Dharmendra Pradhan over alleged irregularities in the NEET examination, reforms to the examination system and justice for students affected by paper leaks.

Fatehi shared a note on her Instagram handle on Thursday and said she hopes the "real solution" comes out. "My heart goes out to every student, every family, and every person carrying the weight of uncertainty. Education is more than exams or marks, it is a sacrifice. Every student who studies late into the night, and every family that suffers financially to provide for their children an education, deserves fairness, dignity and trust," she wrote.

The actor said no result and no system should cost a life. "The reports surrounding the examination paper leak have left do many people feeling disappointed, exhausted and heartbroken. My thoughts are especially with the families who have lost their children. The news of the students committing suicide has shaken me...I am in awe of your bravery and resilience," she added. Several celebrities have extended their support to the students, including Alia Bhatt, Naseeruddin Shah, Ratna Pathak Shah, Shabana Azmi, Prakash Raj, Rajkummar Rao, Revathy, Tovino Thomas, Anurag Kashyap and Arijit Singh, among others.

## Modi Govt Treating Students Seeking Accountability as 'Enemies of the Nation': Sonia Gandhi

New Delhi: In a broadside against the Modi government, Congress Parliamentary Party chairperson Sonia Gandhi on Friday said students have demanded accountability and educational reforms, but the Modi government has responded to their courage with "cowardice and wanton cruelty, treating them not as inheritors of the future but as enemies of the nation".She accused the government of degrading India's education landscape and asserted that the country's students have called the Modi regime's bluff.

She emphasised it is a moral, political, and constitutional duty to stand with students and safeguard their future. "The student protests are a natural consequence of these interrelated forces: today's bleak education landscape, which evokes only hopelessness, and the Modi government's trademark arrogance and unwillingness to be accountable or constructive," Gandhi said in her article titled 'An education system's collapse, young India's trauma' published in The Hindu. She claimed that the 'brutality' perpetrated by the police personnel functioning under the direct authority of the Union Home Minister on student protesters is hardly unprecedented for this regime. "We all remember vividly how armed policemen and paramilitary forces ravaged university campuses during the Citizenship (Amendment) Act-National Register of Citizens protests in 2020. The unacceptable excesses against India's women wrestlers can never be erased from our memories," she said.

The Modi government has not just degraded India's education landscape but has also made a habit of acting with "utter impunity, supreme self-delusion, and abject insensitivity", she alleged. She pointed out that peaceful protests by students across India against examination paper leaks and the overall decline in the education system have been gaining momentum in recent weeks. "Their demands have been straightforward and to the point: accountability from the Government of India and education reform. The Narendra Modi government has responded to their courage with cowardice and wanton cruelty, treating them not as inheritors of the future but as enemies of the nation," she said.

# Puri Gears Up For Lord Jagannath's Bahuda Yatra Amid Heavy Security





Puri: Security was heightened in Odisha's Puri as the seaside town prepared for Lord Jagannath's Bahuda Yatra, or the return car festival, on Friday. The Bahuda Yatra marks the second phase of the annual Rath Yatra, during which Lord Jagannath, Lord Balabhadra and Goddess Subhadra return to the 12th-century Jagannath Temple from the Gundicha Temple, about 2.6 km away. "We have a multi-layered security arrangement for the festival as the number of devotees is increasing by the day. Our security and crowd management arrangements remain similar to the bandobast made during the Rath Yatra on July 16," ADG Soumendra Priyadarshi said.

Security has been further strengthened following Chief Minister Mohan Charan Majhi's directive to place greater emphasis on scientific crowd management and real-time information sharing with devotees after the crowd surge during the Rath Yatra left two devotees dead and several others injured, officials said. Reviewing the preparations on Wednesday, the chief minister directed the police to monitor crowd density continuously and integrate feeds from CCTV cameras with the Integrated Command and Control System to enable a swift response to any untoward situation. He also appealed to devotees to strictly adhere to the guidelines issued by the administration and the police. Besides the deployment of over 13,000 personnel, including Central Armed Police Force (CAPF) personnel, more than 400 AI-enabled CCTV cameras have been installed across the town for real-time surveillance and crowd monitoring. "We are taking all possible measures to ensure the festival concludes smoothly," DGP YB Khurania said.

According to the Shree Jagannath Temple Administration (SJTA), 'Pahandi' -- the ceremonial procession of the deities to the chariots -- is scheduled to begin at noon. "If the rituals are completed ahead of schedule by the grace of the Lord, the 'Pahandi' may commence earlier, as it did last year," SJTA Chief Administrator Arabinda Padhee said. Following the 'Pahandi', Puri's titular king, Gajapati Maharaja Dibyasingha Deb, will perform the ceremonial 'Chhera Pahanra' (sweeping of the chariots), after which devotees will pull the three chariots towards the Jagannath Temple. Meanwhile, the IMD has forecast cloudy skies over Puri, with humidity expected to remain between 80 and 90 per cent and the temperature hovering around 29-30 degrees Celsius.

# India, Romania Aim to Double Bilateral Trade in Three Years



India and Romania on Thursday underlined economic cooperation as key pillar of the bilateral partnership and set a target to double bilateral trade in the next three years while also agreeing to expand cooperation in important sectors such as pharmaceuticals, renewable energy and agriculture. This comes as President Murmu arrived in Romania on a historic visit--the first in three decades by an Indian President. President Murmu shared the detalls in her remarks to the press after the two. countries inked Memoranda of Understanding in the fields of science & technology, sports and culture. Noting how India and Romania have had a close and lasting friendship based on mutual trust, respect and strong people-to-people relations for more than seven decades. She said that over time, the partnership has continuously strengthened and is now entering a new phase with more ambitious goals, strong cooperation and a shared vision for the future.

"Economic cooperation is an important pillar of our partnership. We will promote trade and investment, strengthen the supply chain and agreed to encourage close cooperation between the industries of both countries. We have also set a target to double bilateral trade in the next three years, President Murmu said. She further noted, "We agreed to expand cooperation in areas such as manufacturing, pharmaceuticals, health, renewable energy, green hydrogen, agricultural production and fertilizers, science and technology, digital public infrastructure and Al. This cooperation will move forward taking advantage of the complementary capabilities of both our economies."

President Murmu noted that Defence Cooperation is also an important pillar of the partnership and that the two countries agreed to further strengthen the partnership in this field through regular exchange, training, capacity building and close cooperation between the defense industries of both countries. She added, "The Government of India has decided to double the training opportunities under the ITEC program for Romania. These will also include courses related to Al. Our foreign service institute has provided training opportunities for Romanian diplomats to participate in the upcoming professional course. These programs will also include special training on AI and Cyber Diplomacy." President Murmu welcomed the ongoing cooperation between India and Romania. under the International Solar Alliance, and welcomed Romania's intention to join the Coalition for Disaster Resilient Infrastructure and the Global Biofuels Alliance. Murmu informed that when India and Romania complete 80 years of their diplomatic relations in the year 2028, then the two nations have agreed to celebrate this occasion as India-Romania Year of Innovation. The leaders also exchanged views on regional and global developments and reiterated the shared commitment to peace, dialogue and international law so that global challenges can be dealt with effectively. She expressed thanks to Romania for the warm hospitality and looked forward to welcoming President Dan to India. "I hope that soon I will get a chance to welcome President Dan in New Delhi. Ministry of External Affairs Spokesperson Randhir Jaiswal said in a post on X that President Droupadi Murmu held productive discussions with President Nicusor Dan of Romania. "The two leaders reviewed the full spectrum of bilateral cooperation and explored ways to further strengthen collaboration in areas of mutual interest." Three Mous for bilateral cooperation in the field of science & technology, sports and establishment of Chair of Indian Studies at University of Bucharest were signed on the occasion. President Nicusor Dan called it a historic visit by President Murmu to Romania and noted how the two countries have a very old and long-standing partnership, with many new opportunities ahead of them, especially in the economic field: He added, "We are very pleased that a lot of indian investment has come to Romania and today we discussed how we can further increase the investment between India and Romania. In this, we also talked about direct flights between India and Romania. In his concluding remarks, he thanked President Murmu for her visit to Romania and said, "I believe your visit has made a new beginning in our bilateral relations and I am fully confident that we will continue and strengthen our cooperation ahead, both personally and between our two countries.

# కరప లో ప్రకృతి వ్యవసాయపై శిక్షణ



కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం కొంగోడు గ్రామములో ప్రకృతి వ్యవసాయపై శిక్షణలో భాగంగా వి ఏ ఏ లకు, ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తున్న రైతులకు రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్(డి పి డి) ఆత్మ కే. బాబురావు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ, బీసీఎల్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) రత్న ప్రశాంతి పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఆత్మ డిపిడి కె. బాబురావు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల నేల సారం తగ్గడం, సాగు ఖర్చులు పెరగడం, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలు పెరుగుతున్నాయి ఈ పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం రైతులకు స్థిరమైన, లాభదాయకమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది ముఖ్యంగా నేలలోని సేంద్రియ పదార్థం, సూక్ష్మజీవులు పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని సాగు ఖర్చులు తగ్గి రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని రసాయన అవశేషాలు లేని సురక్షితమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని, నీటి వినియోగం తగ్గి, కరువు పరిస్థితులను కొంతవరకు ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణతో పాటు జీవ వైవిధ్యం పెరుగుతుందని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించడంలో తోడ్పడుతుందని తెలియచేశారు. శర్మ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వరి రైతులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు వాతావరణ సూచనలు ఎప్పటికప్పుడు గమనించి, వాటికి అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టాలని తక్కువ కాలంలో పండే వరి రకాలను ఎంపిక చేసుకోవడం, నర్సరీ మరియు నాట్లు వర్షాల పరిస్థితిని బట్టి సరైన సమయంలో వేసుకోవడం, నీటి యాజమాన్యం పాటిస్తూ అవసరమైనప్పుడే నీటిని అందిస్తూ నీటి వృథాను నివారించాలని, సమతుల్య ఎరువుల వినియోగం చేసి, అధిక నత్రజని ఎరువులు వేయకుండా జాగ్రత్తపడాలని ఎండలు ఎక్కువగా ఉంటే చీడపీడలు, తెగుళ్లు పెరిగే అవకాశం ఉన్నందున తరచూ పంటను పరిశీలించాలని, కలుపు మొక్కలను నియంత్రించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చునని ప్రత్యామ్నాయ నీటి వనరులు (బోరు, చెరువు, ఫార్మ్ పాండ్) ఉంటే ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలియచేశారు. రత్న ప్రశాంతి మాట్లాడుతూ వరిలో జీవన ఎరువులైన (PSB, KRB, సూడోమోనాస్) వాడకం ద్వారా నేల సారాన్ని మెరుగుపరుస్తాయి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, మొక్కలు సమతుల్య పోషకాలను పొందుతాయి, పర్యావరణానికి మేలు చేస్తూ స్థిరమైన వ్యవసాయానికి తోడ్పడతాయని అధిక దిగుబడితో పాటు మెరుగైన ధాన్యం నాణ్యతను అందిస్తాయని మరియు రసాయన ఎరువులతో పోలిస్తే అతి తక్కువ ఖర్చుతో వీటిని రైతులు ఉపయోగించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఐ.సత్య , వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.వి సతీష్, బండారు శ్రీరాములు , అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బంద్




గొల్లప్రోలు (జిఎస్ బి వార్త) : రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ లో భాగంగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణము, రూరల్లో పి డి యస్ యు (విజృంభణ) మరియు అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య (AIFTU ) ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కాకినాడ జిల్లా గొల్లప్రోలు లో విద్యాసంస్థలు బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ¬ా×ఖీఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపడుతున్న విద్యార్థులపై,యువకులపై అత్యంత దారుణంగా లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం చాలా దుర్మార్గమని, ఈ దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థి విద్యాసంస్థలు సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతున్న విద్యార్థులకు పలు రాష్ట్రాలు మద్దతు తెలుపుతుంటే మన కూటమి ప్రభుత్వం మాత్రం విద్యా సమస్యలు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ, కనీస మద్దతు తెలుపకుండా రాష్ట్రంలో మెగాపేరెంట్స్ మీటింగ్లు పెట్టుకుంటూ పండగలు చేసుకుంటున్నాయని, దీనిని మా విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని వారు విమర్శించారు. అలాగే ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు డి నారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య రంగాన్ని సర్వనాశనం అయిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరింత దిగజారిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలనిఅయన విజ్ఞప్తి చేశారు బందుకు సహకరించిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశారు.

డిమాండ్లు: 1. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. 2. ఎన్ టి ఏ ని రద్దు చేయాలి. 3. నీట్ పేపర్ లీకేజ్ వల్ల చనిపోయిన విద్యార్థులకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలి. 4. నీటి పరీక్ష విధానం రద్దు చేసి, రాష్ట్రాల వారీగా మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కాకి వీర మానస లక్ష్మి కాకి సంతోషి జూ౦ంబ (జ) కార్మిక సంఘ నాయకులు కేశవరపు వీరన్న గొర్ల శివ నగేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా వారాహి అమ్మ వారి గ్రామోత్సవం

పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్డు నందు వెలసిన శ్రీ వారాహి అమ్మవారికి గుప్త నవరాత్రులలో10వ రోజు వజ్ర వారాహి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చారు. అనంతరం ఎనిమిది గంటలకు రథోత్సవము అంగరంగ వైభవంగా మేళతాళాలు మంగళ వాయిద్యాలు, వారాహి అమ్మ నామస్మరణల మధ్య వైభవంగా సాగింది. గ్రామంలో భక్తులు అమ్మవారికి పసుపు నీళ్లు, మంగళ హారతులు పట్టి నివాళులు, ముడుపులు, మొక్కుబడును చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దశమి శుక్రవారం సందర్భంగా ఆలయానికి భక్తులు విశేషంగా విచ్చేసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తి భగవాన్ రెడ్డి, డి ఆర్ కే రెడ్డి గురుస్వామి, ద్వారంపూడి యువ రాజారెడ్డి, మోహన రెడ్డి, కర్రి రామకృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, ఎన్ వి రామారెడ్డి వారాహి అమ్మ మాలదారులు భక్తులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు-టీచర్లు కలిస్తేనే విద్యార్థుల విజయం

(1వ పేజీ తరువాయి) ఉద్యోగాలు కల్పించేలా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పోలవరాన్ని నెంబర్-1 జిల్లాగా తయారు చేస్తామని... 2000లో జీవో నెంబర్-3 తెచ్చి.. స్థానిక గిరిజనులకే ఉద్యోగాలిచ్చేలా అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. కానీ 2020లో సుప్రీం కోర్టు ఆ జీవోను రద్దు చేసిందని... దీనిపై ఇప్పుడు చర్చిస్తున్నామని గిరిజనులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.

## విద్యార్థుల కలలకు సీఎం ప్రోత్సాహం

సభలో పలువురు విద్యార్థులు తమ లక్ష్యాలు, ఆశయాలను వెల్లడించగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వారిని అభినందించారు. తాను భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా మారి ముఖ్యమంత్రికి రిపోర్ట్ చేస్తానని చెప్పిన విద్యార్థి సాత్విక్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందిస్తూ, అతని సంకల్పం తప్పకుండా నెరవేరుతుందని ఆకాంక్షించారు. "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు అచీవ్" అనేది తాను ఎప్పుడూ చెప్పే సందేశమని పేర్కొన్న సీఎం... పిల్లలను ప్రోత్సహించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. విద్యార్థుల ఆలోచనలు, అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా వారితో నిరంతరం సంభాషించాలని సూచించారు. పోలవరం ప్రాంతం నుంచి ప్రపంచానికి సేవలందించే స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యాశాఖ రూపొందించిన "డ్రగ్స్ వద్దు బ్రో" హ్యాండ్‌బుక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం "బడి కోసం డోనర్" వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పోర్టల్ ప్రారంభమైన వెంటనే మీ సేవ ఆపరేటర్ చిట్టిబోయిన ఉదయ్ కుమార్ రంపచోడవరం హైస్కూల్‌కు రూ.1 లక్ష విరాళం ప్రకటించారు. నెల్లూరు జిల్లా జెడ్పీ హైస్కూల్‌కు పారిశ్రామికవేత్త పూర్ణ చంద్రరావు రూ.4 కోట్ల విరాళాన్ని ప్రకటించారు. వీరిద్దరిని సీఎం చంద్రబాబు అభినందించారు. అలాగే సభా వేదిక మీద నుంచి పోలవరం జిల్లాలో వివిధ శాఖల పనితీరును ముఖ్యమంత్రి వివరించారు. పనితీరు బాగా కనబరిచిన అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి... సభికులతోనూ చప్పట్లు కొట్టించారు.

## పేరెంట్స్, టీచర్లతో ముఖాముఖి

మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా రంపచోడవరం ప్రభుత్వ హైస్కూలు, జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు, మార్కులు, హాజరు, ఆరోగ్య వివరాలను స్వయంగా పరిశీలించి తల్లిదండ్రులకు వివరించారు. ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల రిపోర్టు కార్డులను వారి ఇళ్లకే పంపేలా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మరో తరగతి గదిలో స్మార్ట్ బోర్డు ద్వారా బోధనా విధానాన్ని పరిశీలించిన సీఎం.. కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించి వారిని ఉత్సాహపరిచారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నాటిన మొక్కలను పరిశీలించిన సీఎం.. గ్రీన్ పాస్‌పోర్టు, క్యూఆర్ కోడ్ ఆధారంగా మొక్కల వివరాలు తెలుసుకునే విధానాన్ని అభినందిస్తూ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మెగా పీటీఎం ఫొటోఫ్రేమ్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఫొటో దిగారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సీఎం

మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత, రుచి ఎలా ఉందని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం మరింత మెరుగ్గా అందించాలని సీఎం సూచించారు. విటమిన్ లోపాలు రాకుండా పోషకాహారం అందిస్తున్నామని, కంటి పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనంతో పాటు చిక్కి, ఉదయం రాగిమాల్ట్ అందిస్తున్నామని చెప్పగా, ఇంటికి వెళ్లే ముందు కూడా చిక్కిలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అనంతరం విద్యార్థుల కోరిక మేరకు వారితో కలిసి ప్రత్యేకంగా ఫొటోలు దిగుతూ ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అడ్డతీగల డెంగ్యూ నివారణ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



అడ్డతీగల,(జిఎస్ బి వార్త)జూలై 24: అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం లో మనమే మన ఇంటి హీరోలం... డ్రై డే పాటిద్దాం... డెంగ్యూను తరిమేద్దాం అనే నినాదంతో డెంగ్యూ నివారణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడియాట్రిషన్ డాక్టర్ హర్ష,డెంటల్ వైద్యురాలు అనూష మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే ఏడిస్ దోమల జీవన చక్రం, వాటి పెరుగుదల, కుట్టే విధానం గురించి ప్రజలకు శాస్త్రీయంగా వివరించారు. డెంగ్యూ సోకినప్పుడు రక్తంలోని ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గే పరిస్థితి,దానివల్ల కలిగే ఆరోగ్య సమస్యలు,వ్యాధి తీవ్రత పెరిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశాలపై అవగాహన కల్పించారు.జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల నొప్పులు, శరీరంపై ఎర్రటి మచ్చలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. చెక్ -- క్లీన్ -- కవర్ అనే మూడు పద్ధతులలో సూపర్ పవర్ సందేశాన్ని ప్రజలకు అందించారు.ప్రతి వారం ఒకరోజు డ్రై డే పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూడాలని,నీటి నిల్వ పాత్రలను తరచూ ఖాళీ చేసి శుభ్రపరచి మూతలు పెట్టాలని సూచించారు.పాత టైర్లు,కొబ్బరి చిప్పలు,కూలర్లు, పూల కుండీలు, డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే డెంగ్యూ దోమల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రమైన పరిసరాలే అంటువ్యాధుల నివారణకు ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా,వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పిల్లలు,వృద్ధులు, గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం హెడ్ సిస్టర్ నాగమణి, తదితర వైద్య సిబ్బందితో పాటు శానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డిల్లీ విద్యార్థి సంఘాలకు మద్దతుగా అన్నవరంలో ర్యాలీ

అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 24 : డిల్లీలో విద్యార్థి సంఘాలు చేస్తున్న నిరసనలకు మద్దతు తెలుపుచూ శుక్రవారం అన్నవరంలో ర్యాలీ చేపట్టారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ, దేశ రాజధాని ఢిల్లీలో జరిగే విద్యార్థుల నిరసనలకు మద్దతుగా అన్నవరంలో విద్యార్థి సంఘాలు మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సరమర్ల మధుబాబు మాట్లాడుతూ, నెల రోజులుగా నిద్రాహారాలు మాని, రాత్రి పగలు నిరసనలు చేస్తుంటే, పోలీసులు విచక్షణా రహితంగా విద్యార్థినీ, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం అత్యంత హేయమైన దుశ్చర్య అని, విద్యార్థుల డిమాండ్ల మేరకు కేంద్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రిచే రాజీనామా చెయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరు అప్రజాస్వామికమని దుయ్యబట్టారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు కాల మహర్, గుణపర్తి అపురూప్, బత్తిన తాతాజీ, చెక్క భీమరాజు, రాయి శ్రీనివాస్, శివకోటి కుమార్, తాటిపాక శ్రీనివాస్, పండగ శ్రీనివాస్, బత్తుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

## మెగా పేరెంట్స్ మీట్ లో ఎమ్మెల్యే



సామర్లకోట, జూలై 24, జి ఎస్ బి వార్త : మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఏపీ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరుగుతుందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలతో హెచ్ఎం రాయుడు విజయలక్ష్మి ఆధ్వర్యంలో, పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి హెచ్ లీలా శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పసల పద్మ రాఘవరావు, రిటైర్ ఉపాధ్యాయులు పాల్గొనగా మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశం 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చినరాజప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థీ చదువుకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ ప్రకారం అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లీప్ స్కూల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గం లో జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల లీప్ స్కూల్ కి ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంలో నడిపించడం జరుగుతుందని, మంత్రి లోకేష్ విద్యా రంగంలో పలు మార్పులు చేపడుతుండగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యత తీసుకుని గిరిజన ప్రాంతాల్లో రోడ్లు,మౌలిక సదుపాయాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పెద్దాపురం నియోజకవర్గం లో సంక్షేమమే కాకుండ అభివృద్ధి పనులను వేగ వంతం చేయడం జరిగిందని దానిలో భాగంగా పెద్దాపురం, సామర్లకోటలో రూ. 20 కోట్లతోను, రూరల్ ప్రాంతాల్లో రూ.50 కోట్ల నిధులతో అభివృధి పనులు చేయడం జరుగుతుందని, పెద్దాపురం - సామర్లకోట పట్టణాల ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును ఏలేరు నుండి తీసుకుని వచ్చి అందజేయడం జరుగుతుందని,గ్రామాల ప్రజలకు గోదావరి నుండి త్రాగునీరును ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విద్యా నాణ్యత పెంపే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి తల్లిదండ్రులు లీప్ యాప్ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే చినరాజప్ప పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పలు విషయాలపై ప్రసంగించారు. అంతకు ముందు సాన సతీష్ బాబు ఫౌండేషన్ అధ్యక్షులు తలాటం హరీష్ సౌజన్యంతో పాఠశాల మైదానంలో సరస్వతీ దేవిని ప్రతిష్టించగా, ఎమ్మెల్యే చిన రాజప్ప,కూటమి నాయకులు పాల్గొని ప్రాంగణానికి కొబ్బరి కాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ నిర్వహించి సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం పాఠశాల, కళాశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే చినరాజప్ప అభినందించారు. అలాగే సామర్లకోట పెద్దాపురం పట్టణాల్లో అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలను హెచ్ఎం అధ్యక్షతన నిర్వహించగా ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, బదుగు శ్రీకాంత్, సరోజ వాసు, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, పిట్టా జానకి రామారావు, అందుగుల మణికుమారి జార్జి చక్రవర్తి, తాతపూడి కృష్ణ బాబు, బలుసు వాసు, తాతపూడి అరుణ్ వంశీ, దేవుళ్ళ శివ, పడాల వీరబాబు, తలాటం హరీష్, ఏం.ఈ.ఓ పుల్లయ్య, నూతలపాటి అప్పలకొండ, ఎస్ఎంఎస్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చాకుల లోవరాజు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు హనుమత్ రావు, సరస్వతీ, గురు ప్రకాష్, సామర్లకోట సిఐ ఏ కృష్ణ భగవాన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కోసం షెడ్ ఏర్పాటు




సామర్లకోట, జూలై 24, జి ఎస్ బి వార్త : సామర్లకోట యువత ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా సామర్లకోట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కార్తీక్, ఆసుపత్రి ఫార్మసీ ఎదురుగా రోగులు, వారి సహాయకులు ఎండ, వర్షాల నుంచి రక్షణ పొందేందుకు షెడ్ అవసరాన్ని హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డా. దేవగురు చంద్రశేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో డా. దేవగురు చంద్రశేఖర్ ఈ విషయాన్ని కెటిసి విద్యాసంస్థల చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి దృష్టికి తీసుకు వెళ్లగా , ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి, తన స్వంత ఖర్చులతో షెడ్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు డా. కార్తిక్ చెప్పారు. ఈ షెడ్ ఏర్పాటుతో ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు ఎండ, వర్షాల ఇబ్బందుల నుంచి ఉపశమనం పొందనున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమాజ సేవ పట్ల చిత్తశుద్ధితో ముందుకు వచ్చి సహకరించిన కెటిసి విద్యాసంస్థల చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి కి సామర్లకోట యువత, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ చదవాలనుకున్నవారికి లయన్స్ ఆర్థిక సహాయం

కాకినాడ, (జిఎస్ బి వార్త ) ఫ ప్రతి వ్యక్తి విద్యావంతుడు ఐతే సమాజం అభివృద్ధి చెందుతుందని అందుకే లయన్స్ క్లబ్ కాకినాడ విద్యాసహాయ ప్రాజెక్ట్ లో భాగంగా చదువును ఆర్థిక ఇబ్బందుల వలన ఆపేసిన వారిని విద్య పట్ల ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందని లయన్ బాదం బాలకృష్ణ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ చదవాలనుకున్నవారికి ఆర్థిక సహాయం మరియు అవసరమైన పుస్తకాలను అంద చేస్తుందని చదువు పూర్తయిన తర్వాత వారికీ ఆసక్తి వున్నచో స్కిల్ డెవలప్మెంట్ కోర్సుకు పంపడం జరుగుతుందని తెలియ చేసారు. ముందుగా అప్లై చేసుకున్న 10 మంది టెన్త్ క్లాస్ మరియు 10 మందికి ఇంటర్మీడియట్ కోర్సులకు లయన్స్ క్లబ్ కాకినాడ ద్వారా స్పాన్సర్ చేయడం జరుగుతందని ఆసక్తి గలవారు జులై 29 29 లోపు అప్లై చేసుకోవాలని తెలియచేసారు. అప్లికేషన్స్ ను ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ మోహన్ కుమార్, మొబైల్ నెంబర్ 9440147785 సోనా షాపింగ్ మాల్, మెయిన్ రోడ్, కాకినాడ లో అందచేయాలని, కో ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ లక్ష్మణ రెడ్డి,ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి కృష్ణ మూర్తి కమిటీ మెంబెర్స్ వ్యవరిస్తున్నారు. లయన్స్ బాదం బాలకృష్ణ లయన్స్ క్లబ్ , కాకినాడ లయన్స్ పి . కృష్ణ మూర్తి ప్రెసిడెంట్.

# శాఖంభరిగా కనకదుర్గ అమ్మవారు



సామర్లకోట, జూలై 24, జి ఎస్ బి వార్త : ఆషాఢ మాసం పురస్కరించుకుని సామర్లకోట అయోధ్యరామపురంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకాంబరీ దేవి అమ్మవారిగా శుక్రవారం అలకరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారు శాకాంబరీగా దర్శనానికి తెల్లవారు జాము నుండి పెద్ద ఎత్తున ప్రత్యేకరీతిలో అలంకరణ చేపట్టి పూజలను నిర్వహించగా అమ్మవారి ఆలయానికి పెద్ద భక్తులు చేరుకుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## చదువును మించిన ఆయుధం లేదు మంత్రి సుభాష్



కాజులూరు (జిఎస్ బి వార్త) జులై 24 : కాజులూరు మండలం గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కాజులూరు జూనియర్ కళాశాల నిర్వహించిన 'మెగా పేరెంట్స్–టీచర్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తల్లికి వందనం రాష్ట్రవ్యాప్తంగా .ప్రభుత్వ ప్రాధాన్యత: మన కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇస్తోంది.భారీ కేటాయింపులు తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.47 లక్షల మంది విద్యార్థుల ప్రయోజనం కోసం, 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ. 10,120.78 కోట్లను ప్రభుత్వం నేరుగా జమ చేస్తుందని .ప్రతి బిడ్డకూ సాయం ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే, అంతమందికీ ఒక్కొక్కరికి రూ. 13,000 చొప్పున అందిస్తూ వారి విద్యా భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ఆయన అన్నారు ముందుగా గొల్లపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో తాడి మాసారెడ్డి (రామారెడ్డి) విద్యార్థిని విద్యార్థులకు భోజనం వసతి కోసం ఏర్పాటుచేసిన డైనింగ్ హాల్ షెడ్డును మంత్రి సుభాష్ ప్రారంభించారు స్కూళ్లు మైనర్ రిపేర్లు వాటర్ సమస్య పై స్కూల్ చైర్మన్ శివ శంకర్ మంత్రి దిష్టికి తీసి రాగా తక్షణమే స్పందించి సత్యం ఫౌండేషన్ ద్వారా చేస్తానని హామీ ఇచ్చారు కోసం ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మార్కెట్ డైరెక్టర్ అక్కల రి శ్వంత్ కాజులూరు మండల పార్టీ ప్రెసిడెంట్ చవ్వాకుల నారాయణ మూర్తి తాడి రామారెడ్డి చుండ్రు వీర్రాజు చౌదరి గొల్లపాలెం సొసైటీ చైర్మన్ అంగర్ కృష్ణ స్కూల్ చైర్మన్ ముర్రే శివశంకర్ తోట కృష్ణ పలి వేల రాజు అంగర శ్రీనివాస్ దడల నాగర్జున కోక హరి వడ్డాది ధరణి కోటా తాతబ్బాయి సందాల మల్లిబాబు ఆటోస్ చిన్న స్కూల్ హెచ్ఎం సుశీలమణి పిటి లు సునీల్ కుమార్ రాజు గొల్లపాలెం వైద్యాధికారిలు డాక్టర్ సౌజన్య శ్రేయ స్థానిక సెక్రటరీ సిహెచ్ సూర్య ప్రకాష్ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీసత్యదేవ జూనియర్ కళాశాలలో ఘనంగా మెగా పేరెంట్స్,టీచర్స్ మీట్ 4.0



అన్నవరం,(జి ఎస్ బి వార్త), జులై – 24 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ 4.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవస్థానం కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులు వారి తల్లిదండ్రులనుద్దేశించి ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల బాధ్యతగా మెలగాలని అలాగే దేవస్థానం విద్యార్థుల విద్యాభివృద్ధికై అన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి అన్నవరం దేవస్థానం అహర్నిశలు కృషిచేస్తుందన్నారు.దేవస్థానం పాలకమండలి సభ్యులు కామర్సు చిరంజీవి మాట్లాడుతూ దేవస్థానం అందజేస్తున్న ఫలాలను ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో అతిథి శంఖవరం మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యార్థుల కోసం,విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును, తల్లిదండ్రుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట్ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం కోసం దేవస్థానం యాజమాన్యం మరియు అధ్యాపకులు చేస్తున్న కృషిని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం మరియు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు మెరపల నరసయ్య, మద్దు వీరబాబు, దాసరి శంకర్, అధ్యాపకులు సుంకర వర ప్రసాద్, పొన్నాడ సూరిబాబు, బెక్కం శ్రీనివాస్, కొండబాబు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు ఇప్పించాలని రైతులమొర...

యు కొత్తపల్లి జూలై 24(జి ఎస్ బి వార్త )జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ పాల్ యు కొత్తపల్లి మండలం రమణక్కపేట నీటిపారుదల సమస్యలపై ఆకస్మిక తనిఖీ చేశారు.రైతులందరూ జిల్లా వ్యవసాయ అధికారిని కలిసి తమ వ్యవసాయ భూములకు సాగునీరును ఇప్పించవలసినదిగా కోరారు.దీనిపై జిల్లా వ్యవసాయాధికారి రాబర్ట్ స్పందించి వివరములు తెలియపరచమని రైతులను అడుగగా వారు పంట కాలువల యందు తూడు ఉండుటవలన పంట కాలువలలో ఉన్న నీటిని సక్రమముగా ఉపయోగించుకోలేక పోతున్నామని మరియు మాదాపురం నుండి ఆర్ఆర్బీ ట్యాంకు వరకు గల పంట కాలువలో తూడును తొలగించిన ఎడల తమ పంట పొలాలకు నీరు పుష్కలంగా సరఫరా అవుతుందని తెలియజేసినారు జిల్లా వ్యవసాయ అధికారి వారు వివరములు తెలుసుకొని నీటి సమస్యపై నీటిపారుదల శాఖకు తెలియపరచిదమని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి వి జోగిరాజు, రమణక్కపేట గ్రామ రైతులు అబ్బాయి రెడ్డితదితరులు పాల్గొన్నారు



## కరప మండలంలో బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు వీరేంద్ర



కరప(జిఎస్ బి వార్త): నీట్ పేపర్ లీక్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ జూలై 24 శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్ కరప మండలం లో విజయవంతం అయిందని కరప మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు వీరేంద్ర తెలిపారు. శుక్రవారం బంద్ లో భాగం గా మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు మూసివేయడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ అనంతరం విద్యార్థులను బంద్ నిమిత్తం ఇంటికి పంపించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సంజయ్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీక్ అవ్వడం వల్ల 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. 2014 నుంచి సుమారు 152 పరీక్ష పత్రాలు లీక్ అవ్వడం చాలా దారుణమన్నారు. పేపర్ లీక్స్ అవ్వడం వల్ల ప్రతిభ ఉన్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా పటిష్టమైన పరీక్ష వ్యవస్థను తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై దాడిని ఖండించారు. తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు వీరేంద్ర, విశ్వేశ్వర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు, నిపుణుల మార్గదర్శకతతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

### : జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



అమలాపురం, జులై 24:(జిఎస్ బి వార్త) :వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, నిపుణులు విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడం ద్వారా వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ముమ్మిడివరం నియోజకవర్గంలోని ఐ. పోలవరం మండలం వేగిరాజు నారాయణరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నైడియా దేవి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పి–4 (గాబఎశ్రీఅఎ ౄతీఅఱఛీవఋఖతీఅవతీంష్ట్రఱజూ టశీతీౄవశీజూశ్రీవ'ఱ్శీతీశీంజూవతీఱ్‌ఎ)' కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సెలవుల్లో ప్రతి పాఠశాలలో కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే సరైన దిశానిర్దేశం అందించి, వారి ఆసక్తులు, ప్రతిభకు అనుగుణంగా ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. సంక్రాంతి సందర్భంగా స్వగ్రామాలకు వచ్చే వైద్యులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రవాస భారతీయులు, పూర్వ విద్యార్థులు తమ పాత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో అనుభవాలు పంచుకోవాలని ఆయన కోరారు. వారి విజయగాథలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధనపై స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. పదో తరగతి అనంతరం అందుబాటులో ఉన్న విద్యా మార్గాలు, వృత్తి విద్య, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సులు, పోటీ పరీక్షలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ప్రభుత్వ పరిపాలనపై కూడా అవగాహన పెంపొందించాలని అన్నారు. విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి వారికి తగిన విద్యా, వృత్తి అవకాశాల ఎంపికలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రతి పాఠశాల స్థానిక నిపుణులను ఆహ్వానించి ప్రత్యేక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ మెగా పేరెంట్ మీటింగ్, 'తల్లికి వందనం' వంటి కార్యక్రమాలు విద్యార్థుల విద్యా ప్రగతికి దోహదపడతాయని అన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, విద్యామిత్ర కిట్లు, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, లీప్ యాప్, డిజిటల్ విద్య, డోనర్ యాప్ వంటి కార్యక్రమాలపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరళావతి, డిప్యూటీ కలెక్టర్ కె. అచ్చితకుమారి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి. మమ్మీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వి. నాగేశ్వరరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరం

### మెగా పేరెంట్స్ సమావేశంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరం అని, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బచ్చు రామం మున్సిపల్ కార్పొరేషన్ గర్ల్స్ హై స్కూల్ జగన్నాధపురం, మహాత్మా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ గాంధీనగర్ నందు, అన్నవరం సత్యదేవ ఉమెన్స్ జూనియర్ కాలేజీ నందు నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం కోసం తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తమ కుటుంబానికి, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. అనంతరం తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాల అవసరాలు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోఆర్డినేటర్ ఎం సత్యనారాయణ ణజూ సుబ్బారావు, వీజూ రవి, ప్రధానోపాధ్యాయులు రాధా,ూఎ సత్యనారాయణ రాజు, ధన కృష్ణ, నాయకులు డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, గదుల సాయిబాబా, చొక్కా గిరి, జొన్నాడ వెంకట రమణ, కొప్పిశెట్టి చంద్రమౌళి, మైలపల్లి విద్యా సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.10లక్షల మంది విద్యార్థులు

### రంపచోడవరం మెగా పేరెంట్-టీచర్ మీట్ లో విద్య శాఖ మంత్రి నారా లోకేష్




రంపచోడవరం(జిఎస్ బి వార్త): వచ్చే ఏడాది లోగా గిరిజన ప్రాంతాల్లో భవనాలు లేని ప్రభుత్వ స్కూళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తాం, పాడైన బిల్డింగులను బాగు చేస్తామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రంపచోడవరం గవర్నమెంట్ హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మనందరి రెండేళ్ల కృషి ఫలించింది. సుమారు 1.10లక్షల మంది విద్యార్థులు ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ స్కూళ్లలో చేరారు. దీనికి కారణం ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులే. పిల్లల మంచిమార్కులే మనకు పబ్లిసిటీ. ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ముందు నో అడ్మిషన్ బోర్డులు చూస్తున్నాం. నేను నా నియోజకవర్గం మంగళగిరిలో పర్యటిస్తున్నప్పుడు ఒక తల్లి నా దగ్గరకి వచ్చింది. అన్నా నా బిడ్డకి స్కూల్ లో సీట్ కావాలి అని అడిగింది. ఆ సీట్ ప్రభుత్వ పాఠశాలలో కావాలి అని అడిగింది ఆ తల్లి. నేను ఒక్క నిమిషం షాక్ అయ్యా. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిడమర్రు స్కూలును పైలెట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేశాను. అది సక్సెస్ అయితే నియోజకవర్గానికి ఒక స్కూల్ కట్టాలి అనేది లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ పెరిగింది. ఉపాధ్యాయుల కఠోరశ్రమతో ప్రభుత్వ స్కూళ్లకు పూర్వవైభవం వస్తోంది. మన ఇంట్లో కొడుకు అయినా... కూతురు అయినా... మొదటిసారి పాఠశాలకు వెళ్లే రోజు ప్రతి తల్లిదండ్రి కళ్లలో ఆనందం ఉంటుంది... అదే సమయంలో ఒక చిన్న ఆందోళన కూడా ఉంటుంది. నా బిడ్డ బాగా చదువుకోవాలి... మంచి మనిషిగా ఎదగాలి... జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే ఆశ ప్రతి తల్లిదండ్రి గుండెల్లో ఉంటుంది. ఆ ఆశను నమ్మకంగా... ఆ కలను నిజంగా మార్చే వేదికే మన మెగా పీటీఎం. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం చూస్తుంటే... ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంలా అనిపించడం లేదు... ఒక కుటుంబ వేడుకలా ఉంది. నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ఒక హామీ ఇచ్చాను. ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తానని మాట ఇచ్చాను. ఈరోజు ఆ హామీని నిలబెట్టుకునే ప్రయాణంలో మొదటి అడుగు పడింది. ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన ప్రతి ఉపాధ్యాయుడికి... ప్రతి తల్లిదండ్రికి... ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. రంపచోడవరం వచ్చిన తరువాత కొత్త ఉత్సాహం వచ్చింది. ఈ నేలలో వీరత్వం ఉంది...త్యాగం ఉంది. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు గారు నడిచిన గొప్ప నేల రంపచోడవరం. గిరిజనుల ఆత్మగౌరవ పోరాటానికి సాక్ష్యం ఈ గడ్డ. రంపచోడవరం అడవుల్లో అల్లూరి సీతారామరాజు గారు స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు. ఆ జ్యోతి దేశ భక్తిగా మారింది. ఇక్కడికి వచ్చినప్పుడు పచ్చని అడవితల్లి స్వాగతం పలికింది. గిరిజనుల ఆత్మీయత మరిచిపోలేను. మెగా పీటీఎం మొదలు పెట్టినప్పుడు నుంచి ఒక్కో ప్రాంతంలో జరుపుకుంటున్నాం. ఈ మెగా పీటీఎం గిరిజన ప్రాంతం అయిన రంపచోడవరంలో జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. మనం దేవుడిని చూడకపోయినా ఉన్నాడని నమ్ముతాం. ఎందుకంటే ప్రేమ ఉన్న చోట దేవుడు ఉంటాడు, సేవ ఉన్నచోట దేవుడు ఉంటాడు, త్యాగం ఉన్న చోట దేవుడు ఉంటాడు. మన లైఫ్ లో అలాంటి దేవుళ్ళు ఇద్దరే ఉన్నారు. మన మొదటి దేవుళ్లు తల్లిదండ్రులు, మన జీవితానికి దారి చూపించే దేవుళ్లు ఉపాధ్యాయులు. అందుకే ప్రతి మెగా పీటీఎంలో మనం ఒక అందమైన సంప్రదాయాన్ని ప్రారంభించాం. 'తల్లికి వందనం'... ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు... మనకు జన్మనిచ్చిన తల్లికి, మన భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞత చెప్పడం. పిల్లలూ... ఇప్పుడు మీ అందరినీ ఒక చిన్న కోరిక కోరుతున్నాను. మీ అమ్మగారి పాదాలకు నమస్కారం చేయండి. అమ్మకు నమస్కారం చేయడం అంటే... దేవుడికి నమస్కారం చేసినట్టే. అలాగే మీ ఉపాధ్యాయులను, మీ తల్లిదండ్రులను, మీ పెద్దలను ఎప్పుడూ గౌరవించండి. ఆ గౌరవమే మీ జీవితంలో గొప్ప విజయాలకు పునాది అవుతుంది. తల్లి ఆశీస్సులు ఉంటే విజయానికి అడ్డు ఉండదు. గురువు ఆశీస్సులు ఉంటే భవిష్యత్తు బాగుంటుంది. డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారు చిన్నప్పుడు ఒక సాధారణ కుటుంబంలో పెరిగారు. తన జీవితంలో ఇద్దరు వ్యక్తులు నాకు గొప్ప బలం ఇచ్చారు... నా తల్లి... నా గురువు అని అబ్దుల్ కలాం గారు చెప్పారు. తల్లి మంచి విలువలు నేర్పింది... గురువు పెద్ద కలలు కనడం నేర్పారు. ఒక రోజు ఆయన టీచర్ సుబ్రహ్మణ్య అయ్యర్ పక్షులు ఎలా ఎగురుతాయో పుస్తకంలో చెప్పి ఆపలేదు. పిల్లలందరినీ సముద్ర తీరానికి తీసుకెళ్లి ప్రత్యక్షంగా చూపించారు. ఆ రోజు కలాం గారి మనసులో విమానాలపై ఆసక్తి పుట్టింది. అదే ఆసక్తి ఆయనను ఏరోస్పేస్ ఇంజనీర్‌గా... క్షిపణి శాస్త్రవేత్తగా... చివరకు భారత రాష్ట్రపతిగా తీర్చిదిద్దింది. ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక పాఠాన్ని మాత్రమే చెప్పడు... జీవితానికి దిశ చూపిస్తాడు. ఆ ఇద్దరూ లేకపోతే అబ్దుల్ కలాం రాష్ట్రపతి కాలేకపోయేవారు. ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక గొప్ప తల్లి... ఒక గొప్ప గురువు ఉంటారు. నేను విద్యా శాఖ మంత్రి అయిన రెండేళ్ల తరువాత మీరంతా నాకు ఒక కిక్ మూమెంట్ ఇచ్చారు. నేను మొదటి పీటీఎం రోజు చెప్పాను టెన్త్, ఇంటర్ రిజల్ట్స్ వచ్చినప్పుడు 111, 222, 333, ర్యాంక్స్ అన్నీ మావే అని ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు యాడ్స్ ఇస్తాయి. అలాంటి రిజల్ట్స్ మేము సాధిస్తాం అటువంటి యాడ్ ఇస్తాం అని. నా కోరిక మీరు తీర్చారు. ఈ ఏడాది వచ్చిన టెన్త్ అండ్ ఇంటర్ రిజల్ట్స్ లో మన పిల్లలు రికార్డులు బద్దలు కొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం చరిత్ర లో మొదటి సారి టెన్త్ అండ్ ఇంటర్ లో ర్యాంక్స్ సాధించిన పిల్లల ఫొటోలతో యాడ్స్ ఇచ్చాం. అందులో ముఖ్యమంత్రి గారి ఫోటో లేదు, నా ఫోటో లేదు. ఇది నా విజయం కాదు.. ఇది ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు విజయం. మన పిల్లల ఫోటోలను పేపర్ లో , టివిలో చూసినప్పుడు నాకు నిజంగా కిక్ వచ్చింది. మీరు బాగా చదివి మంచి మార్కులు సాధిస్తేనే నాకు సీఎం గారు మంచి మార్కులు వేస్తారు. మీరు పరీక్ష తప్పితే సీఎం గారు నాకు మైనస్ మార్కులు వేస్తారు. మీ మార్కులే... నా ప్రోగ్రెస్ రిపోర్ట్. నా ప్రోగ్రెస్ రిపోర్ట్ మాత్రం మీ చేతిలో ఉంటుంది. నా భవిష్యత్తు మీ చేతిలో ఉంది. విలువలతో కూడిన విద్య అవసరం. అందుకే మనం చాగంటి కోటేశ్వరరావు గారిని అడ్వైజర్ గా నియమించుకున్నాం. ఆయన చెప్పిన ఒక మాట నాకు బలంగా గుర్తుండిపోయింది. తల్లికి చెప్పలేని పని ఏదీ చెయ్యొద్దు అన్నారు. వినడానికి చాలా సింపుల్ గా ఉంటుంది. కానీ అర్థం చేసుకుంటే అందులో చాలా పవర్ ఫుల్ మెసేజ్ ఉంది. ఆయన రాసిన విలువల పుస్తకాలు మనం విద్యార్థులకు అందిస్తున్నాం. ఈ సందర్భంగా మీకు ఒక ముఖ్యమైన విషయం చెబుతాను. మహిళలను గౌరవించడం మన ఇంటి నుండి మొదలవ్వాలి. ఇప్పటికీ కొంత మంది మహిళల్ని కించపరుస్తూ మాట్లాడతారు. అమ్మాయిలా ఏడవొద్దు, చీర కట్టుకున్నావా, గాజులు వేసుకున్నావా అని మహిళల్ని అవమానపరుస్తూ మాట్లాడతారు. అలాంటి మాటలు ఎవరు మాట్లాడినా వద్దు అని గట్టిగా చెప్పండి. మహిళల జోలికొస్తే లోకేష్ అన్న తోలు తీస్తాడు అని వార్నింగ్ ఇవ్వండి.

## కరప లో 10,014 మంది విద్యార్థుల కు తల్లులు ఖాతాలో 13.2 కోట్లు తల్లికి వందనం ఎమ్మెల్యే పంతం నానాజీ

కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం పెనుగుదురు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "మెగా పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ 4.0 విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడు తూ పెనుగుదురు గ్రామ పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులకు తల్లికి వందనం రెండవ విడతగా వారి తల్లుల ఖాతాల్లో మొత్తం 663 మందికి రూ. 86,19,000/– జమ చేశామని తెలిపారు. కరప మండల పరిధిలోని 10,014 మందికి రూ. 13,01,82,000/– తల్లుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. పెనుగుదురు గ్రామ ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా తెచ్చుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. అలాగే జి ఓ 117 సవరణ ద్వారా కాకినాడ రూరల్ నియోజకవర్గానికి 35 మోడల్ స్కూల్స్, 3 ఉన్నత పాఠశాలలు మంజూరు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.